VISALAANDHRA Phone 5301

ఉదయం

★★ Regd No H 203

విశాలాంధ్ర
చందా వివరాలు
జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు తగ్గింపురేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40-00	....	రు. 54-00
6 నెలలకు	20-00	....	27-00
3 నెలలకు	11-00	....	13-50

విశాలాంధ్ర

703140

సంపుటి 19 సంచిక 300 | విజయవాడ 22-1-1970 గురువారం | 6 పేజీలు 12 పై.

★ ఆకర్షణీయమైన బొట్టుకు ★
కమల్ డీలక్స్ గంధ్
[కుంకుమ] వాడండి!
అన్నిచోట్ల లభించును.
తయారుచేయువారు :
కమల్ ప్రొడక్ట్స్, బొంబాయి-64 (వెస్ట్)

బొంబాయి కాంగ్రెస్ తీర్మానాల అమలుకై నిపుణుల సంఘం

నియమించే అధికారం అధ్యక్షునికిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జనవరి 21

బొంబాయి కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానాలను అమలుపరచటానికి, నిరుద్యోగ నిర్మూలనకు తీసుకోవలసిన నిర్దిష్టమైన కార్యక్రమాన్నిరూపొందించేందుకు అనుభవజ్ఞులైన ఆర్థిక వేత్తలతోకూడిన ఒక సలహా సంఘాన్ని వేసే అధికారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గురుమూర్తి కిస్తూ నేడు యిక్కడ సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది.

తెలంగాణా ప్రజలలో వున్న అసంతృప్తిని తొలగించేందుకు యింకా చర్యలు తీసుకోవలసి వుందని శ్రీ గురుమూర్తి కార్యవర్గానికి యిచ్చిన రిపోర్టులో తెలిపారు.

నేడిక్కడ కాంగ్రెస్ ఆఫీసులో జరిగిన రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షులు శ్రీయుతులు గురుమూర్తి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రాంతీయకమిటీ అధ్యక్షులు చొక్కారావు, కాకాని వెంకటరత్నం, యస్. రామచంద్రారెడ్డి, యస్. జయపాల్ రెడ్డి, అక్కల కోటయ్య, యం. వి. కృష్ణారావు తదితరు సభ్యులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్రమంత్రులు శ్రీ యుతులు పి. వి. నరసింహారావు, జి. సంజీవరెడ్డి, ఏ. తిమ్మారెడ్డి, అంకినీడు ప్రసాదరావు, హాజరయ్యారు.

కార్యవర్గ నిర్ణయాలను, దర్శనను రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. కృష్ణారావు వత్తికలవారికి విడుదలచేశారు.

వ్యవసాయ కార్మికులకు బంజరు భూములను పంచే కార్యక్రమంలోవున్న అవకతవకలను తొలగించి సక్రమమయిన పంపిణీ జరుపుటకు గ్రామ, ప్లాకు, జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పరచాలని, ఈ పంపక

(మిగతా 2 వ పేజీలో)



ఆదాయం పన్ను ఎగవేసిన సి.బి. గుప్తా

శ్రీ అర్జున్ అరోరా వెల్లడి

కాన్పూర్, జనవరి 21

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా కట్టవలసిన ఆదాయం పన్ను సమస్యను వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదిస్తానని నేను పార్లమెంటు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా ప్రకటించారు.

శ్రీ అర్జున్ అరోరా విడుదలచేసిన ప్రకటనలో, ముఖ్యమంత్రి గుప్తా, ప్రభుత్వానికి బాలామొత్తాన్ని ఆదాయం పన్నుగా కట్టవలసి వున్నదనికూడా తెల్పారు.

1967 లో ఆర్థికశాఖమంత్రి మురార్జీ గుప్తా కట్టవలసిన ఆదాయం పన్నుగూర్చి పట్టించుకోనందువల్ల గుప్తా ఆదాయం పన్ను కట్టకుండా తప్పించుకున్నారనికూడా అర్జున్ అరోరా ప్రకటించారు.

అజయ్ముఖర్జి పట్ల దురుసు ప్రవర్తన

కలకత్తా, జనవరి 21

ఈరోజు కోపోద్రిక్తులైన కొంతమంది ప్రదర్శకులు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ముఖర్జీని మోటారోపై అయనపై దాడి చేసుకున్నారు.

ప్రదర్శకులు మార్క్సిస్టుపార్టీ సభ్యులు వార్తలని చెప్పబడుతున్నది.

శాసనసభ భవనంలో, ముఖ్యమంత్రి నివాస భవనం ఎదుట ఈ సంఘటన జరిగింది.

ఐ.ఎన్.టి.యు.సి. నాయకుని మోటారు

రూర్కెలా, జనవరి 21

ఐ ఎన్.టి.యు.సి అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు అయిన శ్రీ కానాజ్ పాండేను, హరిద్వార్‌లోని బారక్ హెవీ ఎలక్ట్రికల్ కార్మికులు మోటారు చేశారు.

పోలీసులు నిలిపివేయబడ్డారుకాని, వాడు తోక్కం కలుగజేసుకోలేదు.

ఏ. ఐ. టి. యు. సి. మహాసభల సంరంభం

బెంగాల్ నుండి 1200 మంది ప్రతినిధులతో ప్రత్యేక రైలు

కలకత్తా, జనవరి 21

"గుంటూరు చలో" అన్న నినాదంతో కలకత్తానుండి 1200 మంది ప్రతినిధులుగల ఒక ప్రత్యేకరైలు గుంటూరు ఎ ఐ.టి యు సి.మహాసభకు తరలి రానున్నది. "గుంటూరు చలో" అన్న నినాదం బెంగాల్ పారిశ్రామిక కార్మికులలో ప్రతిధ్వనిస్తున్నది. మహాసభను బహిష్కరించాలన్న మార్క్సిస్టుల నిర్ణయాన్ని యీ నినాదం మార్చివేసే అవకాశంవుంది. వారి వైఖరిలో మార్పు రావచ్చు.

గుంటూరులో జరిగే ఎ. ఐ. టి. యు సి మహాసభకు హాజరుకావద్దని మార్క్సిస్టుపార్టీ యూనియన్లకు మార్క్సిస్టుపార్టి పొలిట్‌బ్యూరో ప్రజాతంత్ర వ్యతిరేకంగా పిలుపునిచ్చినా, మహాసభలో పాల్గొనడానికి బెంగాల్‌లో చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

అనేక సంవత్సరాల అనంతరం ప్రప్రథమంగా బెంగాల్‌నుండి రైల్వేమెన్స్ ఎ. ఐ. టి. యు. సి. మహాసభకు హాజరుకానున్నారు. 50,000 మంది సభ్యత్వంగల ఆగ్నేయ రైల్వేమెన్స్‌యూనియన్ ఎ. ఐ. టి. యు. సి తో అనుబంధింపబడింది. ఈ యూనియన్ నుండి పెద్దసంఖ్యలో ప్రతినిధులు గుంటూరు మహాసభకు హాజరుకానున్నారు.

మార్క్సిస్టుపార్టీ సభ్యులుగూడా పనిచేస్తున్న పోర్ట్ అండ్ డాక్ వర్కర్స్ యూనియన్, మార్క్సిస్టుపార్టీ నిర్ణయాన్ని తిరస్కరించి మహాసభకు ప్రతినిధులను పంపాలని నిర్ణయించింది.

పశ్చిమబెంగాల్‌నుండి వచ్చే ప్రతినిధులలో ఇంజనీరింగ్ కార్మికులు అధికసంఖ్యాకులున్నారు.

బ్రిటిష్ వెయిట్, టెక్స్‌టైల్స్, ఇండియన్ బ్రెన్ స్టాండర్డ్ వాగన్‌ల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. జూట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. పురిలియాలోని 20,000 సభ్యత్వంగల బీడీకార్మిక యూనియన్ నుండికూడా అధికసంఖ్యలో ప్రతినిధులు హాజరుకానున్నారు.

టొగ్గు యజమానులతో పోరాటంసల్పే కాలరీ మజ్‌దూర్ యూనియన్ పాల్గొననున్నది. క్రిమాయి టీ తోటల కార్మికులు పెద్దయెత్తున హాజరుకానున్నారు.

గుంటూరు ఎ ఐ టి యు సి పట్ల ప్రజా సంఘాల ఆసక్తి

శ్రీ గౌడ్ ప్రకటన

హైదరాబాదు, జనవరి 21

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, డా॥ రాజ్ బహదూర్ గౌడ్ నేడు ఈ క్రింది పత్రికా ప్రకటన చేశారు

"గుంటూరులోని మంగళగిరిలో జరిగే అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభలకు, తమ పరిశీలకులను కూడా పంపవచ్చునా అని నివిధ యూనియన్లు చాలా ఆతురతతో అడుగుతున్నాయి

"అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రత్యేకాహ్వానంమీద, ఇతర రాష్ట్రాల, ఇతర దేశాల, సోదరసంస్థలనుంచి సౌభ్రాతృత్వ ప్రతినిధులు ఈ మహాసభకు హాజరవుతున్నారు."

అనుబంధంకాని యూనియన్లు, లేదా ఇతర యూనియన్లకు అనుబంధమైనవి. పరిమిత సంఖ్యలో పరిశీలకులను పంపవచ్చు"

"ఈ సౌకర్యం, అనుబంధ యూనియన్లుగా వుండడానికి తిరస్కరించబడిన యూనియన్లకు వర్తించదు."

"పరిశీలకులను పంపాలని కోరుతున్న యూనియన్లు, దయచేసి యస్. వి. యన్. కవర్తి, కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, ఎ. ఐ. టి. యు. సి. రిసెప్షన్ కమిటీ ఆఫీసు, కొత్త పేట, గుంటూరుకు వ్రాయండి.

పరిశీలకులు ఎ. ఐ. టి యు. సి ప్రతీరు. 2 రు. భోజన సౌకర్యాలకు రు. 10 రు చెల్లించాలి.

విజయనగరంనుండి 5 గురు ప్రతినిధులు

విజయనగరం, జనవరి 21

విజయనగరంనుండి వివిధ యూనియన్ లకుచెందిన 5 గురు ప్రతినిధులుగుంటూరులో జరుగనున్న ఎ. ఐ. టి. యు సి. మహాసభలలో పాల్గొంటారని తెలుస్తున్నది.

ఆ ఐదుగురిలో విజయనగరం మున్సిపల్ వర్కర్స్‌యూనియన్, కన్‌ఫెక్షనరీ వర్కర్స్ యూనియన్, అల్యూమినియం వర్కర్స్ యూనియన్, ఆయిల్ అండ్ కేక్ వర్కర్స్ యూనియన్‌లకు చెందిన వారుంటా .

(వి. వి.)

వరంగల్ ప్రతినిధివర్గం

వరంగల్, జనవరి 20

గుంటూరు ఏ. ఐ. టి. యు. సి. మహాసభకు వరంగల్ నుండి ఎనిమిది మంది సభ్యులు గల ప్రతినిధి వర్గం త్వరలోనే బయలుదేరనున్నది.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీయుతులు కృష్ణమూర్తి, యస్. రామనారాయణ నాయకత్వం వహిస్తున్నారు.

ప్రెస్‌కార్మికుల పక్షాన శ్రీ జి ఉప్పలయ్య, చేనేత కార్మిక సంఘం పక్షాన శ్రీ లక్ష్మీపతి రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

లోతట్టు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు

రాష్ట్ర హోంమంత్రి ప్రసంగం

హైద్రాబాద్, జనవరి 21

లోతట్టు గ్రామాలకు రోడ్లు, నీటి సౌకర్యాలు కల్పించే నిమిత్తం రు 2½ కోట్లు ఖర్చుచేయటం జరుగుతుందని రాష్ట్ర హోంమంత్రి శ్రీ జె వెంగళరావు గతసోమవారం మాణిక్యపురంలో తెలిపారు.

మాణిక్యపురం, కొత్తగూడెంకు 35మైళ్ళ దూరంలో వుంటుంది.

కోయ, ఇంజారా, తదితర వెనుకబడిన తరగతుల వారికి కాస్తతక్కువట్టాలు యివ్వటం జరుగుతుందనీ యిందుకు ఏర్పాట్లు జరిగిపోతున్నాయని అన్నారు.

వచ్చే నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలోని చెరువుల మరమ్మత్తులపై రు. 10 కోట్లు ఖర్చు చేయటం జరుగుతుందని ఆయన చెప్పారు.

తిరుపతి కాటన్ మిల్లు వివాదం

లేబర్ కోర్టుకు నివేదన

హైదరాబాద్, జనవరి 21

తిరుపతి కాటన్ మిల్లు యజమానులకూ, కార్మికులకూ మధ్య జరిగిన వివాదాన్ని తీర్చుకోనం గుంటూరు లేదా కోర్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంపి వేసింది.

సర్వీస్ కమిషన్‌కు ఆర్. టి. సి. లో రిక్రూట్‌మెంటు బాధ్యత

కేరళ శాసనసభచే బిల్లు ఆమోదం

తిరువనంతపురం, జనవరి 21

ఆర్. టి. సి. లో రిక్రూట్‌మెంటు బాధ్యతలను కేరళ పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు అప్పగిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుపై కాంగ్రెస్ వారి తర్వాత పూర్తిచేసి కేరళ శాసనసభ నేడు ఆమోదించింది.

ఆర్.టి.సి. లో రిక్రూట్‌మెంటు సంబంధించిన ఆర్డినెన్సును ఈ బిల్లు తొలగిస్తుంది. స్పీకర్ అనుమతి నిరాకరించినప్పటికీ సభా హక్కుల సమస్యను శ్రీ చంద్రశేఖరన్ (ఇండి) ప్రస్తావించటంతో ఆయనను స్పీకర్ శ్రీ డి. దామోదరన్ పోట్టి సభను నిడివెట్టి హాజరుకావలసిందిగా ఆదేశించారు.

రు. 28 లక్షల దొంగబంగారం పట్టివేత

బొంబాయిలో

బొంబాయి, జనవరి 21

బొంబాయిలోని పారిబర్స్ వద్దనున్న ఒక డ్యాంక్‌లో రు 28 లక్షల విలువచేసే దొంగ బంగారాన్ని సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు నేడు పట్టుకొన్నారు.

ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులనుకూడా అరెస్టుచేశారు

పట్టుబడిన ఈ బంగారు పలకలపై ఇంగ్లీషు ప్రెంచి దాపరు గుర్తులున్నాయి.

ఫిబ్రవరి 10 న మాజీ సంస్థానాధీశుల సమావేశం

ఢిల్లీలో

న్యూఢిల్లీ, జనవరి 21

ఫిబ్రవరి 10 వ తారీఖున మాజీ సంస్థానాధీశులంతా బొంబాయిలో సమావేశం కానున్నారని తెలుస్తున్నది.

ఈ సమావేశం మూడు రోజులపాటు కొనసాగుతుంది.

అభ్యుదయ పథానికి అడ్డు తగిలిన సిండికేట్

శ్రీ చొక్కారావు విమర్శ

విజయవాడ జనవరి 21

ఐక్యకాంగ్రెస్‌లో 'సిండికేటుగా' వ్యవహరిస్తూ, నెహ్రూ కాలంనుంచి పార్టీచీలేవరకూ ఎలాంటి అభ్యుదయ కార్యక్రమం అమలు జరుగకుండా అడుగడుగునా అడ్డు తగిలిన మితవాదవర్గమే నేడు బయటకు వెళ్ళిన సిండికేటు కాంగ్రెసు అని నేటి మధ్యాహ్నం మున్సిపల్ స్టేడియంలో జరిగిన కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రాంతీయకమిటీ అధ్యక్షులు శ్రీ చొక్కారావు అన్నారు.

నెహ్రూ తర్వాత నాయకత్వాన్ని గుప్పెటలో పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పడిన స్వార్థపర. మితవాదవర్గాల మూలాయే సిండికేటని. ఆ ప్రయత్నం విఫలంకాగానే ప్రధాన మంత్రిని ఎన్నిక చేయడంలో పార్టీని కర్రేలను తమ చేతులలో వుంచుకొని ఇందిరాలాం ఈ సిండికేటు కాలం గడిపిందని శ్రీ చొక్కారావుగారు సిండికేటు నాయకులను విమర్శించారు.

సంజీవరెడ్డిని రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించింది ఇందిరాగాంధీ అనే వాదనకు జవాబిస్తూ సంజీవరెడ్డి ఓటమికి కారణం వి.వి.గిరిని తప్పు చూపెట్టేవారుకారని అన్నారు.

మొన్నటివరకు ఇందిరాగాంధీని బలపరచిన సిండికేటు మొరార్జీ దేశాయితో రాజీ ఎలా కుదిరిందని ప్రశ్నించారు. "మొరార్జీ మితవాద వర్గాల ప్రతినిధి. ఈ సిండికేటు నాయకులు లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీలపైవు వుండి చివరకు తమ ఆధిపత్యం

(మిగతా 2వ పేజీలో)

నేడే ప్రారంభం!

ది బోర్డు ఆఫ్ డైరెక్టర్సు ఆఫ్
ఉమ ఇన్‌వెస్ట్‌మెంట్సు ప్రైవేట్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : బెంగుళూరు
UMA INVESTMENTS (P) LTD. H.O. BOMBAY.
హెడ్ ఆఫీసు : బొంబాయి

వారు తమ
"పొనూరు" బ్రాంచిని
చేబోలు సీతారామయ్య బిల్డింగ్ యందు
22-1-1970 — గురువారం
సాయంత్రం 7 - 8 గంటల మధ్య ప్రారంభించెదరని తెలియపర్చుటకు సంతోషించుచున్నారు.

ప్రారంభకులు : డా॥ డి. ప్రకాశం, M. L. A. ★ అధ్యక్షులు : డా॥ యస్. చంద్రమౌళి, M.B. B.S.,

ఇట్లు :
ఎ. వి. గుప్త, మేనేజింగు డైరెక్టరు.

: ఇతర బ్రాంచీలు :
బొంబాయి, కెనమూరు, ఔలిచేరి, కాసర్‌గాడ్, ఇరిట్టి, కున్నంకులము, ట్రిచూర్, గుడలూరు, మాలాపురం, తానా, చెంబూరు, హైదరాబాద్, సికింద్రాబాద్, గుంటూరు, మైసూరు, మెరకార్, బెంగుళూరు, మన్‌ధ్య, తుమకూర్, నంజన్‌గూడ్, గురువాయూర్, పళని, పాలాచి, దిండ్‌గల్, కోయంబత్తూరు, త్రిచి, పాల్‌ఘాట్, ఒట్టపాలెం, పర్నితాలమం.

చిట్స్ రు. 1,000 నుంచి 50,000 వరకు

GEMINI

ఇరాక్‌లో

అభివృద్ధినిరోధకుల కుట్ర విఫలం

బాగ్దాద్, జనవరి 21

ఇరాక్ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు అభివృద్ధినిరోధకులు తలపెట్టిన కుట్ర భగ్నం చేయబడిందని గత రాత్రి బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

కుట్రదారులపై విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని నియమించటం జరిగిందని తెలియజేయబడింది.

మామూలు రేడియో కార్యక్రమాన్ని రద్దు చేసి ప్రత్యేకంగా ఈ వార్తను బాగ్దాద్ రేడియో ప్రసారంచేసింది.

ముగ్గురు సభ్యులుగల ఈ న్యాయస్థానానికి అధ్యక్షుడుగా రెవల్యూషనరీ కమాండ్ కౌన్సిల్ సభ్యుడు వుంటాడు.

విచారణ జరిపుగానీ, కుట్రదారుల వివరాలనుగాని రేడియో ప్రకటనలో తెలియజేయలేదు.

వేయిమంది రైతుల ప్రదర్శన

వరంగల్‌లో

వరంగల్, జనవరి 20

నిన్న యిక్కడ శ్రీయుతులు గోపాలరావు, మోహనరావు, రామిరెడ్డి, వెంకట్రామయ్య, అబ్రహంల నాయకత్వాన వరంగల్ తాలూకా రైతు ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో వేయి మంది రైతులు పాల్గొన్నారు. ప్రదర్శన హనుమకొండలోని వేయి స్తంభాల గుడినుండి ప్రారంభమై జిల్లా కలెక్టరు ఆఫీసు వరకు సాగింది.

ఆర్. డి. ఓకు పై నాయకులతో పాటు శ్రీయుతులు లాల్యా, రాజమల్లు మహబూబు, ప్రతాపరెడ్డి, ఇస్మాయిల్ మెమోరాండం సమర్పించారు.

భూమి శిస్తు రెమిషన్ విషయాన్ని పరిశీలిస్తానని ఆర్. డి. ఓ. హామీ యిచ్చారు.

బీహార్ ఎస్.ఎస్.పిలో భేదాభిప్రాయాలు

మితవాదపార్టీలతో పొత్తు విషయమై

పాట్నా, జనవరి 20

బీహార్‌లో మిశ్రమప్రభుత్వం ఏర్పాటుపై యస్. యస్. పి. పైఖరిని గురించి జన సంఘం కొన్ని వివరణలను కోరటంతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటును మూడు వజల సంఘటనను ఏర్పాటు చేయటానికి యస్. యస్. పి చేస్తున్న ప్రయత్నాలను కొంత విఘాతం కల్గినట్లు తెలుస్తున్నది.

మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుపై యస్ యస్. పి. నాయకులు విడిగా ప్రకటనలు చేస్తున్న దృష్ట్యా, వారి పైఖరిని గురించి వివరణను కోరవలసివచ్చిందని రాష్ట్ర జన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కైలాస్‌పతి మిశ్రా తెలియజేశారు.

సంయుక్త విధాయకదళ్‌ను ఏర్పాటు చేయటానికి మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలైన సిండికేటు కాంగ్రెస్, జనసంఘ, స్వతంత్ర పార్టీలతో యస్ యస్. పి. చేతులు కలపటాన్ని మీమిర్చిస్తూ రాష్ట్ర శాసనసభ యస్. యస్. పి. ఎక్కువ ఉనాయసలు శ్రీ ఇంద్రకుమార్ చేసిన ప్రకటనను దృష్టిలో వుంచుకొని శ్రీ మిశ్రా పై విధంగా తెలియజేశారు. శాసనసభా యస్.యస్.పి. పార్టీ నాయకులు శ్రీ రామానంద తివారీ సిండికేటు కాంగ్రెస్ జనసంఘ నాయకులతో విన్న వర్షలు జరుపుతున్న సందర్భంలోనే శ్రీ ఇంద్రకుమార్ పైఖరిగా ప్రకటన చేశారు.

నిన్న జరిగిన చర్చలలో శ్రీ కైలాసపతి మిశ్రాకూడా పాల్గొన్నారు. ఎవరి దృక్పథంతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనున్నదో వివరించవలసిందిగా యస్.యస్.పి. నాయకులను శ్రీ మిశ్రా కోరారు.

తాను అనుసరించవలసిన మార్గమేదో యస్. యస్. పి. ముందుగా నిర్ణయించుకోవాలని, ఏర్పాటు చేయబోయే మిశ్రమ మంత్రివర్గం నాయకులిగా ఎవరు వుండాలన్నది తరువాత నిర్ణయించాలని శ్రీ మిశ్రా అన్నారు.

ఏలూరు ఆర్. టి. సి. కార్మికులచే కోర్కెలదినం

ఏలూరు, జనవరి 20

ప్రదేశ్ ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ ఆదేశానుసారం ఏలూరు ఆర్.టి.సి. డిపోలోని కార్మికులు నేడు నల్లబ్యాడ్జీలు ధరించారు.

నేటి సాయంత్రం డిపోవద్ద జరిగిన బహిరంగసభకు శ్రీ ఎం.డి. జె. అర్షీన్ అధ్యక్షత వహించారు.

ఏలూరు బ్రాంచి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ షేక్ వలీద్ ప్రసంగిస్తూ కార్మికుల కోర్కెలను వివరించారు.

తమవరి కార్మికులు ప్రదర్శనగా వెళ్ళి డిపో మేనేజరును కలుసుకొని కోర్కెల పత్రం అందచేశారు.

డిపో యూనియన్ కన్వీనర్‌లు శ్రీయుతులు అర్షీన్ యిస్మాయిల్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. (వి. వి.)

మెదక్ డిపో ఆర్.టి.సి. ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 20

ఆర్. టి. సి. ఉద్యోగుల సమస్యను పరిష్కరించడంలో జాప్యం విధానాన్ని అనుసరిస్తున్న రోడ్డు రవాణా సంస్థ పైఖరికి నిరసనగా, జనవరి 20 వ తేదీన కోర్కెల దినంగా పాటించాలని ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా ఉద్యోగుల సంఘం యిచ్చిన పిలుపు నందుకుని మెదక్ డిపోలోని ఆర్. టి. సి. ఉద్యోగులు ఒక పెద్ద ప్రదర్శన చేశారు.

మెదక్ డిపో ఆర్. టి. సి. ఉద్యోగులు ప్రదర్శనచేసూ డిపో మానేజరు కార్యాలయానికి వెళ్ళి మానేజరుకు ఒక మెమొరాండం ప్రతిని అందించారు.

ఉద్యోగుల కోర్కెల విషయమై తాను పై అధికారులకు తెలుపుతానని డిపో మానేజరు హామీ యిచ్చారు.

సన్నుల ఎగవేతపై విచారణ సంఘం

త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ సేథీ వెల్లడి

రత్లామ్, జనవరి 20

అదాయపు పన్నుల ఎగవేతను అరికట్టటానికి, గుప్తధనాన్ని వెలికి తీయటానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక విచారణ సంఘాన్ని నియమించనున్నదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సి. సేథీ నేడిక్కడ తెలియజేశారు.

ప్రభుత్వం నియమించనున్న విచారణ సంఘంలో ఆర్థిక నిష్ణాతులు, పరిపాలనా నిపుణులు వుంటారని తెలియజేశారు.

అదాయపుపన్నుల చట్టాన్ని సులభతరం చేయడానికి, బకాయీలను వసూలు చేయటానికి ఈ సంఘం కొన్ని సూచనలు చేస్తుందని చెప్పారు.

శ్రీమతి లలితాశాస్త్రి భావనగర్ సందర్శన

భావనగర్, జనవరి 20

కీ॥ శే॥ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి సతీమణి శ్రీమతి లలితాశాస్త్రి ఫిబ్రవరి రెండవ వారంలో భావనగరేను సందర్శించనున్నారు.

రు. 1.15 లక్షల వ్యయంతో నిర్మించిన జలవంత్ భవనాన్ని ప్రజాసంఘ సేవకులకు సమర్పించే సందర్భంలో హోమశంకుస్థాపన ఆమెను ఆహ్వానించారు.

కేరళ మాజీ ఆర్థిక మంత్రి

కుంజూపై విచారణ ఉత్తర్వు కొట్టివేత

వెల్లింగ్టన్, కుంజూల విషయాలలో నంబూద్రిపాద్ భిన్నవైఖరిని అనుసరించినట్లు హైకోర్టు తీర్పు

తిరువనంతపురం, జనవరి 20

కేరళ మాజీఆర్థికమంత్రి, ఇండియన్ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. కె. కుంజూపై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణను అప్పటి ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ ఆరోపించిన ఉత్తర్వు చెల్లనిదని కేరళ హైకోర్టు నేడు తీర్పు చెప్పింది.

(శ్రీకుంజూపైగల అవినీతి ఆరోపణలపై విచారణను నంబూద్రిపాద్ ఉత్తర్వు ఆరోపించినందుకు 1969 మే 13న శ్రీ కుంజూ మంత్రి పదవికి రాజీనామా చేశారు.)

దర్యాప్తు కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ హైకోర్టులో శ్రీ కుంజూ దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌పై ఈ తీర్పు ఇవ్వబడింది.

దర్యాప్తు కమిషన్ చట్టం క్రింద దర్యాప్తు కమిషన్‌ను నియమించే చట్టబద్ధ లక్ష్యానికి ప్రాథమిక సాక్ష్యాధారానికి సంబంధంలేకుండా వున్నదని హైకోర్టు భావించింది.

అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తన పార్టీ ఆదేశాలకు లోనై వ్యవహరించారని చెప్పడానికి తగినంత ఆధారమున్నదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు - కుంజూపై చర్య విషయాన్ని మంత్రివర్గానికి, దర్యాప్తుసంఘటన సమస్యను కమిటీకి తెలియచేయక పోవడం, మార్క్సిస్టుపార్టీ వహించిన అభివర్ణనాత్మక, అ పార్టీ తీర్మానాల నియంత్రణల తోడుతో, ఆరోపణలు చేసిన ప్రకటనలు, ఈ విషయాన్ని దృఢపరిచిందనడానికి చాలునని అభిప్రాయపడ్డారు.

దరఖాస్తుదారు కుంజూకు రాష్ట్ర ప్రభుత్వమూ, నంబూద్రిపాద్ చెరి 250 రూపాయలు ఖర్చులకింద ఇవ్వకోవాలని తీర్పు యిచ్చింది.

హైకోర్టు తీర్పులోని మరికొన్ని అంశాలిలా వున్నాయి:

శ్రీ కుంజూపైవున్న ఆరోపణలను పోలిన ఆరోపణలే మాజీ ఆరోగ్యమంత్రి శ్రీ వెల్లింగ్టన్‌పైకూడా ఆదేసమయంలో వుండగా ముఖ్యమంత్రి భిన్న వైఖరిని అనుసరించినట్లు కన్పిస్తున్నది.

శ్రీ కుంజూపై తీసుకో తలపెట్టిన చర్య గురించి మంత్రివర్గ సహచరులతోనూ, లేదా సమస్యను కమిటీతోనూ నంబూద్రిపాద్ సంప్రదించలేదు. ఒకవైపు ఇలా మంత్రివర్గానికి తెలియకుండా వుండగా, మరోవైపు ఈ విషయంలో మార్క్సిస్టుపార్టీ చురుగ్గా కార్యకలాపాలు జరిపింది. క్రితం రోజు "వ్యక్తిగతము, రహస్యము" అనే గుర్తుతో ఆర్థిక మంత్రికి తన సహచరుని ద్వారా ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ పంపిన లేఖలోని విషయాన్ని మే 11 వ తేదీ ఉదయం 11.30 గంటలకు మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నతిలా గోష్టికి దాటు పెట్టడం విచారకరం.

కోయా వ్యాఖ్య

మార్క్సిస్టుల పక్షపాతవైఖరికి సంబంధించి యింకా అనేక విషయాలు వెలుగులోకి రావలసివుంది. అని కేరళ హోం మంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడు హైకోర్టుతీర్పుపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

తుదకు తను పార్టీనికూడా సంప్రదించకుండా శ్రీ నంబూద్రిపాద్ విచారణకు ఉత్తర్వు చేశారని, ఈ దర్యాప్తు వెనుక మార్క్సిస్టుల రాజకీయ దురుద్దేశమే వున్నట్లు హైకోర్టు తీర్పు నిరూపించిందని ఐ. ఎస్. పి. నాయకుడు మాజీ మంత్రి శ్రీ కురూప్ వ్యాఖ్యానించారు.

సామాన్యునికి సమాచార సాధనాల అందుబాటు

టెలి కమ్యూనికేషన్ నిపుణులకు శ్రీ సత్యనారాయణ సిన్హా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 21

రేడియోలు, టెలివిజన్లు, టెలికమ్యూనికేషన్లు - అన్నిటిని కూడా సామాన్య ప్రజల అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నించాలని నేడు రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా టెలికమ్యూనికేషన్ల నిపుణులను అభ్యర్థించారు.

అంతర్జాతీయ రేడియో సంప్రదింపుల కమిటి 12 వ ప్లీనరీ సమావేశాలకి శ్రీ సిన్హా ప్రారంభోత్సవం చేశారు. నూరుదేశాలనుండి దాదాపు 350 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

వర్తమాన దేశాలలోని ప్రజలంతా కూడా చౌకలో లభ్యమయ్యే వార్తా సౌకర్యాలకొరకు ప్రతినిధులమీద ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇక్కడ సమావేశమైన ప్రతినిధులంతా కూడా, కోట్లాది ప్రజల కోర్కెలను మనసులోవుంచుకోవాలని ఆయన కోరారు.

ఈ సమావేశం మూడువారాలపాటు జరుగుతుంది. ఆసియాదేశాల్లో యిలాంటి సమావేశం జరగడం ఇదే మొదలు.

ఆధునిక ప్రపంచంలో త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న రేడియో, టెలివిజన్ల ఉపయోగంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యల్ని ఈ సమావేశం దర్శిస్తుంది.

"రాష్ట్రాల వరస్పర అభిప్రాయాల అవగాహనవల్ల, సాంకేతికాభివృద్ధి జరుగుతుంది. అది ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతుంది" అని శ్రీ సిన్హా అభిప్రాయపడ్డారు.

రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

[1 వ పేజీ తరువాయి]

కార్యక్రమం ఉగాదిలోగా పూర్తి చేయాలనీ కార్యవర్గం తీర్మానించింది.

సిండికేటు కాంగ్రెస్ చేతుల్లో వున్న జిల్లా బాలూకా, స్థానిక కమిటీల స్థానంలో అడ్‌హాక్ కమిటీలను వేయటానికి, సిండికేటు ప్రభుత్వం వెన్నుదన్నుగా పార్టీలో వివిధ స్థాయిల్లో ఏర్పడిన ఖాళీలను పూర్తి చేయటానికి ఆయా జిల్లా కమిటీలతో సంప్రతించి వర్గ తీసుకొనటానికి అధ్యక్షునికధికారమిస్తూ తీర్మానించాడు.

అధ్యక్షులు శ్రీ వి. వి. గురుమూర్తి మాట్లాడుతూ, తెలంగాణా సమస్యపై ప్రభుత్వం యింకా తీసుకోవలసిన చర్యలు చాలా వున్నాయని, ప్రజలకు సమైక్య ఆంధ్రవదేశ్‌పై విశ్వాసం కల్గించటానికి, ప్రత్యేకతెలంగాణా నినాదంనుంచి మళ్ళించటానికి కృషి చేయవలసి వుందని అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ చీలికపై బొంబాయిలో జరిగిన ప్రతిపక్ష సమావేశాలపై శ్రీ గురుమూర్తి విమర్శించారు.

ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు చొక్కారావు, మంత్రులు పి. వి. నరసింహారావు, జి. సంజీవరెడ్డి, కాకాని వెంకటరత్నం తదితరులు కూడా మాట్లాడారు.

తెలంగాణా పరిస్థితిపై సమీక్ష చేశారు. మార్చి నెలాఖరులోగా అన్ని జిల్లాల రాజకీయ మహాసభలు జరుపాలనీ, ఏప్రిల్ నెలాఖరు రాష్ట్ర రాజకీయ మహాసభ రాయలసీమలో జరపాలని కార్యవర్గం నిర్ణయించింది.

హైదరాబాద్‌లో ఆధునిక కబేళా నిర్మాణం:

రు. 1 కోటి ఖర్చుతో

హైదరాబాద్, జనవరి 20

హైదరాబాద్ పట్టణంలో 1 కోటి రూపాయల ఖర్చుతో ఒక ఆధునిక కబేళా (కటికశాల) ను నిర్మించబోతున్నారు.

పట్టణంలోని ఒక ఆధునిక కబేళాను నిర్మించేందుకు ఒక ప్రైవేటు యాజమాన్యం ఆసక్తి చూపుతున్నదని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ రహమత్ అలీ నేడు ప్రకటించారు.

అన్నాదురై వర్ధంతి సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళ

మద్రాసు, జనవరి 20

తమిళనాడు ముఖ్య మంత్రి కీ॥శే॥ అన్నాదురై సంస్మరణార్థం ఆయన ప్రథమ వర్ధంతిసందర్భంగా ఫిబ్రవరి 3 న జరిగే ఒక ఉత్సవంలో తంతి తపాలా శాఖ ప్రత్యేక తపాలాబిళ్ళను విడుదల చేయనున్నది.

పౌర సరఫరా శాఖ మంత్రుల సమావేశం

మహారాష్ట్ర ప్రభుత్వ సూచన

బొంబాయి, జనవరి 20

నానాటికి పెరిగిపోతున్న అత్యవసర వస్తువుల ధరల సమస్యను పరిశీలించేందుకు పౌర సరఫరాశాఖ మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వ్రాసిన లేఖలో పై విధంగా సూచించటం జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాశాఖ మంత్రి శ్రీ హెచ్. జి. వార్తక్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు. భాద్యతైలాలతో సహా అనేక అత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, వీటిని అరికట్టటానికి సత్వర చర్యలు తీసుకోవటం అవసరమని ఆయన అన్నారు.

సాయిబీన్ ఆయిల్ కొరతవల్ల వనస్పతి సరఫరా తగ్గిపోయిందనిఅన్నారు. వనస్పతిని ఉత్పత్తిచేసే కొన్ని ఫ్యాక్టరీలను కూడా తాత్కాలికంగా మూసివేయటం జరిగిందని చెప్పారు.

రాష్ట్రానికి యిచ్చే కిరసనాయిల్ కోటాను 55 వేల టన్నుల నుండి 57 వేల టన్నులకు కేంద్ర ప్రభుత్వం పెంచిందని తెలియజేశారు.

జనసంఘ్ కార్యవర్గం సభ్యుల జాబితా

న్యూఢిల్లీ, జనవరి 20

జనసంఘ్ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్, పి. పీతాంబర్ దాసును జనసంఘ్‌పార్టీ ఉపాధ్యక్షులుగనూ, యస్. యస్. భండారీని ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకున్నట్లు నేడు విడుదలైన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీవాజ్‌పాయ్ జనసంఘ్ కార్యవర్గంలోకి కొంతమంది సభ్యులను నామినేట్ చేసినట్లు కూడా ఈ ప్రకటనలో తెలుపబడింది.

శ్రీ అటల్ బిహారీ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారు.

యువ క్రీడాకారుల గుర్తింపుకు పథకం

హైదరాబాద్, జనవరి 19

జిల్లా, తాలూకాల స్థాయిలో ఉన్నత స్థాయికి చెందిన యువ క్రీడాకారులను కనుగొనే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఒక పథకాన్ని చేపట్టగలదని స్పోర్ట్సుకౌన్సిల్ అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రతి అనుబంధ సంస్థకు నిలదగినశక్తి తయారుచేయుటకు ఒక ముగాయి దాను తయారుచేయగలమని చెప్పారు.

ఆటలను అభివృద్ధిపరుచుటకు ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలోను ఒక స్టేడియమ్ వుండాలన్నారు. ఇందుకోసం ప్రతి స్టేడియమ్‌కు రు. 25 వేలను కౌన్సిల్ మంజూరు చేయగలదన్నారు.

గుంటూరు, అనంతపూరు, విశాఖపట్టణాలలో వరుసక్రమంలో వార్షిక 'స్పోర్ట్స్ మీట్'ను ఏర్పాటుచేస్తామని ఆయనచెప్పారు.

భారత్‌లో అహోరాత్రి పెరుగుదలకు అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 21

భారతదేశంలో గొదుమలు సంతో ఉత్తర ప్రాంతం నుంచి వర్షాలు బాగా పడుతున్నట్లు వార్తలు రావడంతో, 69-70 సంవత్సరంలో అహోరాత్రి పదికోట్ల టన్నులకు మించగలదని కేంద్ర ఆహార వ్యవసాయ, మంత్రిత్వ శాఖ అభిప్రాయం వ్యక్తపరుస్తోంది.

శీతాకాలంలో పడవలసిన వర్షాలు పడకపోవడంతో, ఈ సంవత్సరం అహోరాత్రాల లక్ష్యం 10.10 కోట్లు టన్నులు సాధించటం అసాధ్యమేనన్న అభిప్రాయం మంత్రిత్వ శాఖకు కలిగింది.

ప్రస్తుతం తిరిగి వర్షాలు పడటం వల్ల ఖరీఫ్ పంటలోనూ, రబీ పంటపొలా బాగా పండగలదని భావిస్తున్నారు.

66-67 సంవత్సరంలో అధిక దిగుబడి రకాల కింద సాగైన భూమి 46.6 లక్షల ఎకరాలు కాగా, 68-69 లో 220.7 లక్షల ఎకరాలు అయింది. 73.74 నాటికి 620 లక్షల ఎకరాలకు పెంచాలని ప్రతిపాదన వుంది.

తుంబా కేంద్రంనుంచి రాకెట్టు ప్రయోగం

తిరువనంతపురం, జనవరి 21

తుంబా రాకెట్టు ప్రయోగ కేంద్రంనుంచి ఈ ఉదయం సౌండింగ్ రాకెట్లను విజయవంతంగా ప్రయోగించారు.

ప్రయోగం పూర్తిగా విజయవంతమైనట్లు ఒక ప్రతినిధి చెప్పారు.

కె. గోపాలరావుకు ఛాంపియన్‌షిప్

నరసాపూర్, జనవరి 18

ఇక్కడ జరుగుతున్న ఆంధ్ర రెడ్ క్రాస్ టెన్నిస్ టోర్నమెంట్సులో, గుంటూరుకు చెందిన శ్రీ కె. గోపాలరావు, పుణుకుల సింగిల్స్, ఛాంపియన్‌షిప్ సాధించాడు.

ఏలూరుకు చెందిన డి. జి. దాస్‌ను 7.5, 6.1 స్కోర్లతో ఓడించాడు.

జూనియర్స్ సింగిల్స్‌లో గుంటూరుకు చెందిన కె. సుబ్రహ్మణ్యేశ్వర్, వి. ఆర్. రాజును 6.0, 6.3 స్కోర్లతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను సాధించాడు.

వెటరన్స్ సింగిల్స్‌లో కె. వీరభద్రరావు 6.2, 6.3 స్కోర్లతో వి. కృష్ణమూర్తిని ఓడించి ఛాంపియన్ షిప్‌ను సాధించాడు.

తుదకు తను పార్టీనికూడా సంప్రదించకుండా శ్రీ నంబూద్రిపాద్ విచారణకు ఉత్తర్వు చేశారని, ఈ దర్యాప్తు వెనుక మార్క్సిస్టుల రాజకీయ దురుద్దేశమే వున్నట్లు హైకోర్టు తీర్పు నిరూపించిందని ఐ. ఎస్. పి. నాయకుడు మాజీ మంత్రి శ్రీ కురూప్ వ్యాఖ్యానించారు.

వి. ఎస్. ఆర్. కాలేజి ఫైనల్స్‌కు చేరిక

అంతర్ కళాశాల స్టాఫ్ క్రికెట్ పోటీ

తెనాలి, జనవరి 18

ఇక్కడ జరుగుతున్న అంతర్ కళాశాల స్టాఫ్ క్రికెట్ పోటీలో తెనాలి వి. యస్. ఆర్. కాలేజీ, నరసరావుపేట యస్. యస్. కాలేజీల 92 పరుగులతో ఓడించి ఫైనల్స్‌కుచేరుకున్నది.

వి.యస్. ఆర్. కాలేజీ తెనాలి 118(కేశవరావు 25, యస్. ఆర్. కె. మూర్తి 20, జి. వి. యస్. రెడ్డి 20. రామారావు 4.25, మంద్రమౌళి 3-27, శోకుమార్ 3.44)

యస్. యస్. కాలేజి 26. (జి సుబ్బారావు 5.9, యస్. ఆర్. కె. మూర్తి 2.9)

యువ క్రీడాకారుల గుర్తింపుకు పథకం

హైదరాబాద్, జనవరి 19

జిల్లా, తాలూకాల స్థాయిలో ఉన్నత స్థాయికి చెందిన యువ క్రీడాకారులను కనుగొనే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ ఒక పథకాన్ని చేపట్టగలదని స్పోర్ట్సుకౌన్సిల్ అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రతి అనుబంధ సంస్థకు నిలదగినశక్తి తయారుచేయుటకు ఒక ముగాయి దాను తయారుచేయగలమని చెప్పారు.

ఆటలను అభివృద్ధిపరుచుటకు ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలోను ఒక స్టేడియమ్ వుండాలన్నారు. ఇందుకోసం ప్రతి స్టేడియమ్‌కు రు. 25 వేలను కౌన్సిల్ మంజూరు చేయగలదన్నారు.

గుంటూరు, అనంతపూరు, విశాఖపట్టణాలలో వరుసక్రమంలో వార్షిక 'స్పోర్ట్స్ మీట్'ను ఏర్పాటుచేస్తామని ఆయనచెప్పారు.

సిండికేట్ అభివృద్ధి నిరోధకత్వం

[1 వ పేజీ తరువాయి]

నెరవేర్చే వర్తకులు కనుమరుగవుతారేమోనని భయపడి మొరార్జీ దేశాయిని ఇందిరను, దేశానికి ప్రగతి పట్టిందనుకుంటారని అన్నారు.

నేను దేశంలో వస్తున్న మార్పును, సమాజంలో ఇంతకాలం గా వున్న ఆధిపత్యాన్ని పక్కకుపోతుంటే ఉరికిన నేను ఈ పరిణామానికి తన ప్రజాదాయానికి ఎదురీతతో తట్టుకోలేకపోతున్నారని ఎవరైనా అనుకుంటే అది పొరపాటు అని అన్నారు. అట్టి వ్యవస్థను తీసుకున్న సిండికేటును ఈ సూచనశక్తి తుడిచి పెట్టగలదని అన్నారు.

తెలంగాణా సమస్య

తెలంగాణా సమస్య చాలా లోతైనది. అరిష్టమైనదిగా వుందని ఫిబ్రవరి నెలాఖరున పరిష్కార మార్గం ఒకరూపానికి వచ్చే అవకాశం కన్పిస్తున్నదని అన్నారు.

నేనుఆంధ్రప్రాంత కాంగ్రెస్ నాయకులు హృదయ పూర్వక సహకారం, త్యాగం కావాలనీ లేఖను ప్రత్యేకతా వాదులు బలపడే ప్రమాదం వుందని అన్నారు.

తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి పెనుకటికి చేసిన ప్రయత్నం రక్తమయమని, ఇప్పుడైనా తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి కృషి చేయవలసిందిగా తాను బ్రహ్మానందరెడ్డిని అడుగుతున్నానని అలాగే కార్యకర్తలైన వారంతా కూడా బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

దేశంలో సామ్యవాదం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం అత్యంత ప్రధానమైనవనీ, పెట్టుబడిదారీ విధానం, పెత్తందారీ విధానాలు రెండు ప్రమాదకరమైనవనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ కార్యకర్తల సమక్షంలో మాట్లాడుతూ చెప్పారు.

ప్రజాస్వామ్యంలో ఇందిరాగాంధీవంటి విశిష్టమైన నాయకత్వం చాలా అవసరమనీ లేకపోతే అరాజకమౌతుందనీ అయితే అది విజలింగన్న ప్రభుత్వంలాంటిదనీ వ్యక్తిపూజ మాత్రం కాదనీ ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు. ప్రజాస్వామ్యమనే గ్రహిస్తేనే సమాజం బాగా పడుతుంది పార్టీ బాగుపడుతుంది. దేశంలో మానసిక విప్లవం, దృక్పథంలో విప్లవం తీసుకురావాలంటే దానికి పార్టీ కారణమై ఉండాలి.

అయితే బొంబాయిలో ఆమోదించిన తీర్మానాలను అమలు చేస్తామంటే నిస్వార్థపరులైన కార్యకర్తల బాధ్యతాయుత పిలుపు కృషి అవసరంలేకపోతే ఎవరిని పిలవించినా ప్రయోజనంలేదు.

జాతీయ సమైక్యత దేశానికి అత్యవసరం మత కలహాలవల్ల దాదాపుదేశ ప్రజలే నాయకులు మాత్రంకాదు.

ఏదో ఎవర్నో ఎవరివో పిలవెట్టాం ఎవర్నో దించేశాం అంటూ కొందరున్నారు చెప్పన్నారు. ఇవి పెత్తందారీతనం, ఇవి చాలా అనర్థదాయకం. ఇందిరాగాంధీని వ్యక్తిపూజ అంటున్నారు. సరియేసమో. పర్మిట్లు సమాధానచేస్తే దానిని వ్యక్తిపూజ అంటాను.

కార్యకర్తలు పుడుపు యువకులు మహిళలు ఇంతపెద్ద సంఖ్యలో వచ్చినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షాన్నివ్యక్తపరిచారు.

శ్రీ గురుమూర్తి

రాష్ట్ర పి. సి సి అధ్యక్షులు శ్రీ వి వి గురుమూర్తి మాట్లాడుతూ బొంబాయి తీర్మానాలను గురించి ప్రజలకు వివరించారు.

బొంబాయి తీర్మానాలను బలపరుస్తూ శ్రీ సుంకర కనకారావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ కరతాళధ్వనులతో ఆమోదించింది.

క్రిక్కిరిసిన సభ

స్థానిక మున్సిపల్ స్టేడియం మేడపై జరిగిన ఈ సభకు స్త్రీలు పురుషులు దాదాపు మూడువేలమంది క్రిక్కిరిసి కూర్చున్నారు. చోటులేక మరికొంతమంది క్రిందనే ఉండిపోవలసివచ్చింది.

కాంగ్రెస్ పై రాజ్యసభ ఎన్నికల ప్రభావం

న్యూఢిల్లీ, జనవరి 21

రాజ్యసభకు ఏప్రిల్‌లో జరిగే ద్వైవార్షిక ఎన్నికలమూలంగా, కాంగ్రెస్ కొన్ని స్థానాలను కోల్పోయే సూచనలున్నాయి. ఎగువ సభలో, పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ తన బలం కోల్పోతుంది. తత్ఫలితంగా, కాంగ్రెసుయేతరులైన ప్రధాన ప్రతిపక్షాలతో సర్దుబాటు చేసుకోవలసి వుంటుంది.

ఏవి ఏ స్థానాలు కాంగ్రెసు కొన్ని రాష్ట్రాలలో సీట్లు సంపాదిస్తుంది. రాష్ట్రాలలో సాధారణ ఎన్నికలు (సిండికేటు) చేసిపోవడంతో ఏర్పడే సీటు అధికార కాంగ్రెస్ పొందవచ్చు. మరో రాష్ట్రాలలోకూడా మరొక సీటు పొందవచ్చు. ఈ భారీ ఆధిక్యత దిగిపోవడంతో ఏర్పడుతుంది.

ద్వైవార్షిక ఎన్నికల ఫలితం కాంగ్రెసు మీద బాగా పడుతుంది. మొత్తం 106 స్థానాలలో కాంగ్రెసుకు వున్న 41 సీట్లు ఖాళీ అవుతాయి. రాష్ట్రాల వారీగా అంచనా వేసినట్లయితే, అధికార కాంగ్రెసు అభ్యర్థులు 30 మందికి పైగా ఎన్నిక కావాలి.

అధికార కాంగ్రెసు బలం సన్నగిల్లడంతో అటు డి ఎమ్ కె, భారత కమ్యూనిస్టుపార్టీ, పి. ఎస్ పి. వంటి ప్రతిపక్షాలతో సర్దుబాటు చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల విషయంలో గమనించవలసింది మరోకటివుంది. చాలామంది ప్రముఖ నాయకులు - అధికార కాంగ్రెసు, ప్రతిపక్ష కాంగ్రెసు-నుండి మళ్ళీ ఎన్నిక కావాలి. కాని వారు తిరిగి ఎన్నిక అయ్యే అవకాశాలు చాలాతక్కువ వున్నాయి.

ప్రతిపక్ష కాంగ్రెసునుండి ముగ్గురు ప్రముఖ వ్యక్తులు - తిరిగి ఎన్నికయ్యే అవకాశంలేదు వారు అటల్ అలీ, దాదా ధాయిధామా, సాదిక్ అలీ.

అధికారకాంగ్రెసులోనలుగురు మంత్రులు, ఒక డిప్యూటీమంత్రి తిరిగి ఎన్నిక కావాలి. అయితే అందులో ఇద్దరు తిరిగి ఎన్నికయ్యే అవకాశంలేదు.

డా. చంద్రశేఖర్, గుప్తా, పూల్‌దేవీ గురూ శ్రీమతి జహానారాజమహాల్‌సింగ్ - ఈ నలుగురు మంత్రులు గనుక ఏప్రిల్ 2 న అయిపోతుంది. గుజరాత్ తన్నర గెలవవచ్చు. జహానారాజమహాల్‌సింగ్ కూడా గెలిచే అవకాశాలే వున్నవి. కాని చంద్రశేఖర్ (తమిళనాడు), పూల్‌దేవీగురూ (పశ్చిమ బెంగాల్) గెలిచే అవకాశాలు చాలా తక్కువగా వున్నాయి.

ఇక ప్రతిపక్షాల విషయానికి వస్తే మార్క్సిస్టుపార్టీ, ఇద్దరు ప్రముఖ నాయకుల్ని పంపేందుకు గట్టి ప్రయత్నం చేస్తున్నది. పార్టీ బ్యూరో సభ్యులైన హరికృష్ణసింగ్, బసవపున్నయ్యలను అది ఎన్నిక చేసుకుంటుంది.

హరికృష్ణసింగ్‌కు ఆకాలీదళ్ ఇవ్వవచ్చు. అయితే బసవపున్నయ్య అంధ్రనుండి నిలబడే విషయం ఇంకా తేలలేదు.

కౌలు రైతులక్కూడా ఎరువుల అప్పులు

తూర్పు గోదావరిజిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం డిమాండ్

మిమ్మిడివరం, జనవరి 21

కౌలు రైతులకు కూడా ఎరువుల అప్పులు తప్పని సరిగా యివ్వాలని, రైతులయిష్టప్రకారం యే ఎరువులు కావలసి వస్తే ఆ ఎరువులు ఎక్కడ వుంటే అక్కడ కొనుక్కొనుటకు అవకాశం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గం తీర్మానించింది.

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం సంయోగ్యజీలు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు అధ్యక్షతన కాకినాడలో ఈ నెల 17 వ తేదీన జరిగింది.

తుపాను, అతివర్షాలవల్ల పంటలుసర్వం నాశనమై,నష్టపోయిన రైతాంగానికిప్రభుత్వం యింతవరకు సహాయం చేయకపోవటాన్ని ఈ సమావేశం విమర్శించింది.

డెల్టా ఏరియాలో రెండవ పంట సాగు జాలవరకు జరిగిపోవచ్చినా యింతవరకు వ్యవసాయ దారులకు వ్యవసాయక పెట్టుబడులు విడుదల అవ్వలేదు మంజూరు కాలేదు. సమితులలో ఎరువుల అప్పులు యిచ్చే సందర్భాలలో కౌలు రైతులను పూర్తిగాఅడివి చేయటం జరిగింపని ఈ సమావేశం పస్తుంచింది.

తుపానుకు గురైన కొబ్బరి, అరటి చెట్లకు కౌలుదారులకు నష్టపరిహారం యివ్వాలనీ, పరిహారంకూడా తరిగి పంట కాలంలో పనులుచేసే పన్నుతైన కూలాలు యివ్వాలని కార్యవర్గం కోరింది.

ఈ ఆందోళనలో కూడిన మెమోరాండంను జిల్లాకలెక్టరుకు యిచ్చేందుకై సంఘాధ్యక్షులకి బాధ్యత యిచ్చారు.

నిరసిల్లో ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర రైతుసంఘ మహాసభకు 15 మంది ప్రతినిధులను పంపాలని, మరో 4 మేల సభ్యత్వం మహాసభకు నాటికి చేర్పించాలని తీర్మానించారు.

కౌలుదారీ సమస్యలపై జాలూకాలో కౌలు రైతుల సభలు జరిపేందుకు కార్యక్రమం తీసుకొన్నారు.

పతనమందిరం వార్షికోత్సవం

గుంటూరులో

గుంటూరు, జనవరి 21

గుంటూరు, బ్రాడీపేటలోని మహాలక్ష్మి ~~[illegible]~~ ఈనెల 16వ తేదీన శ్రీమతి సుశీలామహంతి అధ్యక్షతన జరిగింది.

పతన మందిరం అధ్యక్షురాలు శ్రీమతి కొండా పార్వతీదేవి స్వాగతం చెప్పారు. శ్రీమతి జి. అన్నపూర్ణ కార్యవర్గ నివేదిక చదివారు.

ఈ సందర్భంగా "గ్రంథాలయాలు - అవశ్యకత" అనే అంశంపై జరిగిన వ్యాస రచన పోటీలలో కుమారి జైపాల నాగలక్ష్మి, కుమారి బి. వరలక్ష్మి, దీనమ్మ బహుమతులు పొందారు.

'నాకు నచ్చిన గ్రంథం' అన్న అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో కుమారి జ్యోతి కర్మయి, రాజేశ్వరి, కిరణ్మయి, లక్ష్మీనిర్మల బహుమతులు పొందారు.

రుద్రంపూర్ బ్రాంచి యువజన సంఘ నూతన కార్యవర్గం

కొత్తగూడెం, జనవరి 20

రుద్రంపూర్ బ్రాంచి యువజన సంఘ 3 వ మహాసభ ఈ నెల 14 వ తేదీన జరిగిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. నారాయణ పతాకావిష్కరణ చేశారు. యువజనసంఘ ఉపాధ్యక్షులు శ్రీ టి. కిష్టయ్య సభకు ప్రారంభించారు. సభకు శ్రీ గుంటా అంకయ్య అధ్యక్షత వహించారు. సభకు 63 మంది సభ్యులు హాజరయ్యారు.

ప్రాంత కార్యదర్శిగా శ్రీ జి. సైమన్, సహాయ కార్యదర్శిగా శ్రీ పి. రామలింగయ్య కోశాధికారిగా శ్రీ టి. కిష్టయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ జి. ఎల్లయ్య, గేమ్స్ కైకలరిగా శ్రీ వి. ఆనందరావు, మరో 5 గురు సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

కొత్తగూడెంలో జూనియర్ కళాశాలను స్థాపించాలనీ, రుద్రంపూర్‌లో ప్రభుత్వ ఆస్పత్రి తెరవాలనీ కోరుతూ తీర్మానించారు.

పాలకొల్లు మున్సిపల్ ప్లాను

ప్రభుత్వ ఆమోదానికై పంపమని గవర్నరు ఆదేశం

హైదరాబాదు, జనవరి 21

పాలకొల్లు మున్సిపాలిటీ లిమిటీలోగల అన్ని భూములు పాను తయారుచేసి 1972 మార్చి 31 వ తేదీలోగా ప్రభుత్వ ఆమోదానికి పంపవలసిందిగా ఆంధ్ర గవర్నరు ఆదేశించారు.

హైదరాబాదు పట్టణ యువజన సమాఖ్య కార్యవర్గ నిర్ణయాలు

హైదరాబాద్, జనవరి 21

హైదరాబాద్ సిటీ యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం యీ నెల 18 న శ్రీ నరసన్ మొయుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన అఖిలభారత యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశ నిర్ణయాలను ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. ప్రభాకరరెడ్డి వివరించారు.

హైదరాబాదు యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి బిబిమ్యాన్ కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. ఈ క్రింది స్థానిక సమస్యలపైన కార్యవర్గం ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించింది.

తెలంగాణా అదనపు సిఫారసు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించి, తెలంగాణా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ప్రజల విశాల ప్రాతిపదికపైనగాక, అవసరాన్నిబట్టి జూనియర్ కళాశాలను ప్రారంభించవలసిందిగా డిమాండ్ చేసింది. హోటలు ఘుమానులు ధరలు పెంచివేస్తున్న అంశాన్ని గమనిక లోకి తీసుకుంది. వెంటనే ధరలు తగ్గించవలసిందిగా సమావేశం డిమాండు చేసింది.

హైదరాబాద్ పట్టణంలో కేంద్ర స్థలంలో మున్సిపాలిటీ స్టేడియం, ఆటయిలు ఏర్పాటు నిర్మించాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. పట్టణంలోని యువకులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం అవార్యమైపోతుందనీ, రవీంద్రభారతి అందరికీ అందుబాటులో లేదనీ తెలియజేసింది.

ఈ సమస్యపై తక్షణమైన చర్యలను తీసుకోవటంలో కాంగ్రెసు, విపక్షమైతే, యువజన సమాఖ్య ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని కార్యవర్గం తెలియజేసింది.

తెలంగాణా మిగులు విధులను ప్రకటించ చేసేందుకు, యీ ప్రాంత అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోడానికి ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించింది. పేద ప్రజలు ఆక్రమించిన స్థలాలనుండి వారిని బాధ చేయుటంతరాదని మున్సిపల్ కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేసింది. విద్యుచ్ఛక్తి రేట్లు హెచ్చింపు పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, మూడు నెలల డిమాండ్ బిల్లుపనిచ్చేటట్లు స్వస్తిచెప్పాలనికోరింది. అందరికీ ఉద్యోగాలు యివ్వాలనీ, లేదా నిరుద్యోగ సహాయం యివ్వవలసిందిగా ఆందోళన ప్రారంభించేందుకు నిర్ణయించింది.

ఈ వారంలోజరిగే పైడిమాన్ల సాధనకు కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఆహ్వాన కార్యవర్గం అధికారం యివ్వబడింది. లెవిన్ శతజయంతి యువజన ఉత్సవాలు, విద్యుత్సం సంస్థీకరణ కార్యక్రమానికి సన్నాహాలు చెయ్యాలని నిర్ణయించింది. చేతన సంఘప్రతిపాదనల ఆధారంగా ఉపాధ్యక్షుడి కార్యక్షేత్రం కొనసాగిస్తున్న సమ్మె పట్ల కార్యవర్గం తన సహకారాన్ని తెలియజేసింది.

కార్యవర్గం వివిధ ఉపసంఘాలను నియమించింది.

4 వేల మందితో బహిరంగసభ

చెంజర్లలో

చెంజర్ల, జనవరి 21

కరీంనగర్ జాలూకా చెంజర్లలో ఈ నెల 12 న కమ్యూనిస్టు పార్టీ ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశం జరిగిన సందర్భంగా రాత్రి 4 వేల మందితో బహిరంగసభ జరిగింది.

శ్రీ వి. కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి 8 గ్రామాలు చొదిన 120 మంది పార్టీసభ్యులు హాజరయ్యారు. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి డా॥ సి. హెచ్. వెంకట్రామారావు రాజకీయ రిపోర్టునిచ్చారు.

బహిరంగ సభను జాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ రంగయ్యాయ్య అధ్యక్షత వహించారు.

సభలో డా॥ సి. హెచ్. వెంకట్రామారావు మాట్లాడుతూ సిండికేట్ స్వతంత్ర, జనసంఘ త్రయకూటమి దేశానికి, ప్రజా స్వాస్థ్యానికి ఎలా కీడుతెస్తున్నదో వివరించారు.

శ్రీ దేశినిమ్ము రాష్ట్రంలో బంజరుపడ్డ రైతు సమస్యలపై మాట్లాడారు.

తర్వాత జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ వి. సిద్ధిరాం, జాలూకా రైతు సంఘ కన్వీనరు శ్రీ జి. మోహన్ రెడ్డి, జాలూకా వ్యవసాయ, కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ రంగం రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘాలను పటిష్టపరంచేసి పోరాటాలను ముందుకు తీసుకు పోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

దగాకోరు ప్రచారం

(4 వ పేజీ తరువాయి)

పుంచుకుంటే దీని లోటుపాటులు అర్థమౌతాయి.

"భూమి నుండి ఫలసాయం పొందుటంలో సహకార సూత్రాన్ని అనుసరించాలని కాంగ్రెస్ అనుసంధితమైన జాతీయప్రణాళికా సంఘం 1941 లో ఆమోదించిన తీర్మానాలు పెడచిపిన పెట్టబడ్డాయి.

ఖనిజ విక్రయాలు, తదితర ఉత్పత్తి, పంటలీ, మార్కెటులు సమాజానికి చెందు, సమాజం చేత నియమబద్ధం చెయ్యబడాలన్న 1947 తీర్మానం అటక్కెం చెయ్యబడింది. నష్ట పరిహార మంటూ చెల్లించ వలసివస్తే - మనం ఎల్లయ్యకు చెల్లించటానికిగాను పుల్లయ్యను పీడించవలసి వుంటుందన్న మహాత్మాగాంధీ హెచ్చరిక కూడా అలక్ష్యం చెయ్యబడింది.

"ప్రాథమిక హక్కుల విషయంలో సర్దార్ పటేల్ కమిటీ పెద్దగా ముందుకు వెళ్ళటానికి సిద్ధపడలేదన్న విషయం స్పష్టం. దరిమిలా జరిగిన పర్యవసానాలు. అస్తిహక్కును కాపాడే ముసాయిదా నిందనిపై వచ్చిన అనేక సవరణలు, సూచనలు ఓడిపోయాయి. ప్రభుత్వాభిప్రాయం దృష్ట్యా యీ పైఖరి అవసరమనిచెప్పి ఈ క్రింది అంశాలు చేర్చబడ్డాయి: "ఒక్కటి మాత్రమేనన్న మాదేమిటి. అనేక యితర వస్తువులుకూడా వశంచేసుకోవలసివస్తుంది. ప్రభుత్వం అలా వశంచేసుకున్నప్పుడు, బలవంతంగా కాకుండా నిష్పక్షపాతంగా పరిహారమిచ్చిన మీద పేర్కొనబడుతుంది."

ఈ వాస్తవాలు తెలిసివుండి గూడా ఈ నాడింత మోసానికి దిగిన రాజకీయ పక్షాలను ఒక కంట కనిపెట్టి వుండకపోతే స్వాతంత్ర్యానంతరం ఇంతకాలమూ జరిపిన తంతునే ఇకముందుకూడా నడుపుతారు

సంజీవరెడ్డి సభ

(4వ పేజీ తరువాయి)

లేదు. వేదికపై వున్న నాయకులకు చెప్పులు తగిలి రక్తం కారింది.

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టుసమితి ఖండన

రాజమండ్రి, జనవరి 21

సిండికేటు నాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి రాక సందర్భంగా యిక్కడ జరిగిన సభపై రాళ్లు విసిరినవారి అరాచక చర్యలను ఖండిస్తూ పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటన చేసింది.

విజయనగరంలో

విజయనగరం, జనవరి 21

సిండికేటు నాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి వచ్చిన సందర్భంగా విజయనగరం ప్రకాశం పార్కులో ఈనెల 16న జరిగిన బహిరంగసభ అల్లరి, గగ్గోలు మధ్య కొనసాగింది.

సభకు మాజీమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజు మాట్లాడిన అనంతరం శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ శ్రీ మొరార్జీ దేశాయ్‌లాంటి ప్రముఖులుండిగా శ్రీ మతి ఇందిరా గాంధీని ప్రధానిగా ఎందుకు ఎంచుకున్నారు అనగానే సభలో గగ్గోలు ప్రారంభమైంది. "కింపకు దిగిపో బ్రహ్మయ్య" అంటూ అరిచారు.

శ్రీ పి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ చీలికకు ఇందిరా గాంధి నియంతృత్వ ధోరణే ప్రధాన కారణమనగానే సభలో అల్లరి పెరిగింది.

'సంజీవరెడ్డి దౌన్, దౌన్, అనే అరుపులమధ్య శ్రీ సంజీవరెడ్డి లేచి మాట్లాడుతూ నేను మాకు పదవులు లేవనే విచారం లేదు. కానీదేశాన్ని ఇందిరాగాంధీ కమ్యూనిస్టులకు అంకితం చేస్తున్నందుకు విచారంగా వుందని చెప్పారు.

శ్రీ మేకా సూరిబాబు కన్వీనరుగా 10 మంది సభ్యులతో ఒక కమిటీని సమావేశం ఏర్పాటుచేసింది. మిగతా సభ్యులు శ్రీయుతులు పెంబర్తి జోగినాయుడు, ఎమ్. నారాయణమూర్తి, ఎం. వి. సత్యనారాయణరాజు, టి. నరసింహులు, పిల్లి చిన అప్పారావు, ఎమ్. నారాయణ, ఎ. బుర్లయ్య, కె. పుల్లయ్య, పాగిన వీరన్నపంతుల్.

జిల్లాలో రెండువేల సభ్యత్వం చేర్పించాలని, సుమారు 200 కూలివంటు సభ్యులను వందాదాదులను చేర్పించాలని సమావేశం నిర్ణయించింది.

తాలూకావారీ సమావేశాలకు నిర్ణయం

వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని విస్తరింపజేసి దృష్ట్యా వివిధ జాలూకాలలో జాలూకా కార్యకర్తల సమావేశాలు జరపాలని సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశాలు ఫిబ్రవరి మాసంలో జరపాలని, కృష్ణాజిల్లాపోట జాలూకా కార్యకర్తల సమావేశం బత్తాపురంలో 10 వ తేదీన, ఎలమంచిలి జాలూకా సమావేశం రాయవరంలో 7 వ తేదీన, పీలేరు జాలూకా సమావేశం చిట్టివలసలో 11 వ తేదీన, నర్సీపట్నం జాలూకా సమావేశం గబ్బరలో 13 వ తేదీన జరపాలని సమావేశంలో నిర్ణయించారు.

మెంటల్ ఆస్పత్రిలో ప్రత్యక్ష కార్యాచరణకు సన్నాహాలు

మెంటల్ ఆస్పత్రి అధికారులు అవలంబిస్తున్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఏ మాత్రం సుముఖతను ప్రదర్శించకపోవటాన్ని తీవ్రంగా విరసిస్తూ మెంటల్ ఆస్పత్రిలోని ఉద్యోగులంతా ప్రత్యక్ష కార్యాచరణకు దిగటానికి నిర్ణయించుకున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ మెంటల్ ఆస్పత్రి సిబ్బంది శ్రీ ఎం. ఆంజనేయులు అధ్యక్షతన సమావేశమై పై నిర్ణయం తీసుకున్నారు.

కె. జి. హెచ్. లో ఆందోళనోద్యమం

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కె. జి. హెచ్. బ్రాంచి కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, మాజీ కార్యదర్శి పార్థసారథి, మరికొంతమంది యూనియన్ ముఖ్యులపైనా కక్ష వహించి, జారీచేస్తున్న మెమోలు, చార్జిషీటులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనోద్యమం సాగించాలని ఇటీవల సమావేశమైన కె. జి. హెచ్. బ్రాంచి కార్యవర్గం నిర్ణయించింది. ఆ సమావేశానికి శ్రీ దిట్టయ్య అధ్యక్షత వహించారు.

దొంగల నాయకుని కాల్చివేత

గ్వాలియర్, జనవరి 20

నిన్న శివపురిజిల్లా మాధోపూర్ గ్రామంలో పోలీసులకూ, దొంగల గుంపుకూ మధ్య జరిగిన సాయుధ సంఘర్షణలో దొంగల గుంపు నాయకుడు బమరాగిపిలియా కాల్చి చంపబడ్డాడు.

గత డిసెంబరులో 7 ప్రైవేటు కంపెనీల రిజిస్ట్రేషను

హైదరాబాదు, జనవరి 21

1969 డిసెంబరు నెలలో అనుమతించబడిన పెట్టుబడి రు. 27,50,000 లు కల 7 ప్రైవేటుకంపెనీలు రిజిస్టరు అయ్యాయి.

ఒక ప్రైవేటు కంపెనీ లిక్విడేట్ చెయ్యబడింది. ఒక పబ్లిక్ కంపెనీ. నాలుగు ప్రైవేటు కంపెనీల పేర్లు, 1956 కంపెనీల చట్టం 560 సెక్షన్ మేరకు తొలగించబడ్డాయి.

ఇదే కాలంలో నాలుగు కంపెనీలు, వాటి అభీష్టమై పెట్టబడిన కేపులో వాటికి వ్యతిరేకంగా నిర్ణయించడం జరిగింది.

హైదరాబాద్‌డి.ఇ.ఓ.కు ఉపాధ్యాయులవినతి

హైదరాబాద్, జనవరి 21

తమకు అప్లైచెయ్యని రిజిస్టర్లు, బాకీలీలు కూడా లభించడంలేదనీ, వాటికోసం హెడ్ మాస్టర్లు తమ జేబులనుంచి డబ్బు ఖర్చుపెట్టుకోవలసి వస్తోందనీ, హైదరాబాదు విద్యాశాఖ ప్రాథమికోపాధ్యాయ సంఘం తరపున డి.ఇ.ఓ. శ్రీ జె. వెంకటేశ్వరరావు వద్దకు యీ నెల 18 వ తేదీన వెళ్ళిన రాయదారగల్లం తెలిపింది.

ఇటీవల తెలంగాణా ఆందోళన సందర్భంగా తగలబెట్టబడిన రికార్డులకు బదులు కొత్త రికార్డులు జారీ చేయాలనీ, తెలంగాణా రక్షణం క్రింద ఉపాధ్యాయులను ప్రోమోట్ చెయ్యాలనీ కోరారు.

ఉపాధ్యాయుల కోర్కెలు జాబితాను తయారుచేసి, డి. ఇ. ఓ. కు సమర్పించేందుకై ఒక ఉపసంఘాన్ని నెలకొల్పాలని తర్వాత జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో నిర్ణయించారు.

కాలేజి అధ్యాపకులకు కరువు భత్యం వెంటనే పెంచాలి

విజయరామరాజు డిమాండ్

కడప, జనవరి 21

కాలేజి అధ్యాపకులకు కరువు భత్యం వెంటనే పెంచాలని శ్రీ వి. విజయరామరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గత సంవత్సరం కాలేజి అధ్యాపకులు కరువు భత్యం సమస్యపై ఆందోళన ప్రారంభించి ముఖ్యమంత్రి జోక్యంపై పరిమించారు. కానీ ఆ విషయం నేటికీ అమలు జరుగలేదు.

ఈ సమస్యలను తావణాయక కష్టంలో కార్మిక, కాలేజి అధ్యాపకులు మరో పోరాటాన్ని ప్రారంభించకముందే కరువుభత్యాన్ని పెంచుతూ ప్రకటనచేసి విజ్ఞతను ప్రదర్శించాలని శ్రీ విజయరామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గోళ్ల నారాయణరావు విప్లవ కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

అనకాపల్లి స్టేషన్‌లో అరెస్టు

విశాఖపట్నం, జనవరి 21

విశాఖజిల్లా విప్లవ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గొళ్ళ నారాయణరావు ప్రాథమిక సభ్యత్వానికి, కార్యదర్శి పదవికి రాజీనామాచేస్తూ ఈనెల 1 న ఒకప్రకటనచేశారు.

ఆ రాజీనామా ప్రతిని ఈ నెల 3వ తేదీన అనకాపల్లి పోలీసుస్టేషన్‌లో యిస్తున్న సమయంలో ఆయనను అరెస్టు చేశారు.

ఆయనను ఏఏస్టేషనూ హాజరుపరచినట్లు తెలియలేదు.

కొన్ని ఉత్పత్తులను లఘు పరిశ్రమలకు కేటాయింపు

గౌహతి, జనవరి 20

కొన్ని ఉత్పత్తులను లఘు పరిశ్రమలకు కేటాయించే విధానాన్ని చేపట్టడం అవసరమని, కేంద్ర పరిశ్రమల స్టేట్ మంత్రి శ్రీ రఘునాథ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

అఖిలభారత లఘు పరిశ్రమల రోడ్డుపై అధ్యక్షత వహిస్తూ శ్రీ రఘునాథరెడ్డి యింకా ఇలా అన్నారు.

కనీసం మరికొన్ని సంవత్సరాలు కొన్ని ఉత్పత్తులను లఘు పరిశ్రమలకు మినహాయించే విధానాన్ని చేపట్టడం అవసరం. ఈలోగా, అని కొంత బలం పుంజుకోగలవు అని ఆయన అన్నారు.

ఇందువల్ల అధికోత్పత్తి కార్యక్రమంలో సాధించాలని ఉత్సాహంతో పాల్గొనలేకపోతున్నారు. పరిశోధకులు జరిపిన ఒక సర్వేలో, పాలరాయిలలో 5 శాతం మంది మాత్రమే అధికోత్పత్తి నిచ్చే మంచిరకం విత్తనాలను, ఎరువులను, తెగుళ్ళను నిర్మూలించే మందులను వాడుకున్నట్లు తేలిందని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోత్రికాకుళం, నల్గొండ, కడప జిల్లాలలో ప్రమాణాత్మకంగా కొన్ని పథకాలను తయారు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

మూడవరోజు స్థానిక సమావేశంలో చర్చల సారాంశంపై కొంతసేపు చర్చ అనంతరం, నూతన కార్యవర్గ ఎన్నికలు మొదలైన వానితో సభ ముగిసింది.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశాలవల్ల పెద్ద చెప్పుకోదగిన ప్రయోజనాలు ఏమీలేవ్వటికీ, కొన్ని ఆసక్తిదాయకమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

రేడియో

శుక్రవారం జనవరి 23

శక 1891 ★ హుపు - 3

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారసమాచారం: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 భావంసమాచారం: 7.00 తె. వా: 7.15 గాంధి మార్గాలు: 7.40 గ మోజో వరప్రసాదరావు: వయోలిన్: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 హై. వరి: 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నతస్థాయి ప్రాథమికపాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 తమిళ మంగళ: 1.30 ఆం. వా: 1.40 సినిమా పాటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 విరామ సంగీతం: 2.10 ఉన్నత ప్రాథమిక పాఠశాలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 గ మోజో వరప్రసాదరావు: వయోలిన్: 5.35 స్థానిక ప్రకటనలు: 5.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 సమకాలీనం: 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 చిత్రతరంగిణి: 7.00 తె. వా: 7.15 వంటలీలలు: 7.45 యువసాహితి: వాహ్యాత్మ కార్యక్రమము: 8.15 నేతాజీ: 8.25 వాద్యబృందం: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 నేతాజీ సుభాస్ చంద్రబోస్: రూపకం: 9.30 ఫీ. రిలే: 10.15 విరామ సంగీతం: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో హెర్జ్)

62.50 మీ (4800 కిలో హెర్జ్)

ఉదయం: 6.25 వందేమాతరం: 6.30 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధి మార్గం: 7.40 స్వరవల్లరి: 7.45 సుప్రభాతం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి వయోలిన్: 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నతస్థాయి ప్రాథమిక పాఠశాలలకు: 12.05 ప్రసారసమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 తమిళ మంగళ శ్రీకార్యక్రమం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. లలిత సంగీతం: 2.10 ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు. 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపజిల్లా మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామస్థులు కేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం: 7.30 చిత్రసీమ: 7.45 యువసాహితి: విజయవాడనుండి రిలే, 8.15 రసతరంగం: 8.45 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి వయోలిన్: 9.45 హిం. వా: (కడప - విశాఖపట్టణాలు మాత్రమే). 9.00 ఆం. వా: 9.15 విజయవాడ వరి: 9.30 ఢిల్లీ నుండి రిలే: 10.15 లలిత సంగీతం: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన; జన గణ మన, సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో హెర్జ్)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో హెర్జ్)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో హెర్జ్)

ఉదయం: 6.30 వందేమాతరం 6.40 ఆం. వా: 6.45 సుగంధసంగీత: 7.00 పి. ఎస్. మోటికర్ వయోలిన్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత: 2.30 పి. ఎస్. మోటికర్ వయోలిన్: 3.00 సమాప్తి.

రాత్రి: 8.00 మరాటీ కార్యక్రమం: 8.30 సుగం సంగీతం: 8.45 హిం. వా: 9.00 చిత్రవళి: 9.15 ఉ. వా 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 పి. ఎస్. మోటికర్ వయోలిన్: 10.30 జనగణ మన - సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో హెర్జ్)

ఉదయం: 6.55 వందేమాతరం, సుంగళ్ పర్వని: 7.00 తె. వా: 7.15 ఆంజనేయం: 7.30 ఇతిహాసాలు: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో హెర్జ్)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 వాద్యసంగీతం: 2.10 పాత పాటలు (తమిళం): 2.40 పాతపాటలకు 3.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో హెర్జ్)

సాయంత్రం: 6.30 పాశ్చాత్య సంగీతం: 6.00 ఆం. వా: 6.05 మానల రెయిడ్‌గర్: 6.30 పిలిచితేపలుకుతాడు: సంగీతసాహిత్యం: 7.00 తె. వా: 7.15 పుల్లికా శ్రీధరన్: 7.45 చిత్రగానం: 8.15 ఆంజలి: 8.30 వాద్యసంగీతం: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 పాట్రిలైట్: 9.30 ఫీ. రిలే: 10.15 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

విశాఖపట్నంలో

వ్యవసాయార్థికశాస్త్రవేత్తల 29వమహాసభ

— ఒకసమీక్ష

గత మాసం చివరిలో విశాఖలో వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తల అఖిలభారత సంఘ 29 వ వార్షిక సభ జరిగింది. సభకు వివిధ యూనివర్సిటీలలోని ఆర్థికశాస్త్ర అధ్యాపకులు, సహకార బ్యాంకుల ప్రతినిధులు తదితరులు సుమారు 210 మంది హాజరయ్యారు. మూడురోజులపాటు సమావేశాలు జరిగాయి. ఈ సదస్సునుగురించి, దాని ఫలితాలనుగురించి అతి కంగా అంచనా వేసినవారు నిరాశకు లోనౌతారని చెప్పకతప్పదు. ఈ సమావేశం కొన్ని కీలక సమస్యలను కూలంకషంగా చర్చించి,కొన్ని నిర్ణయాలు చేయగలదని, ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకునే సందర్భంగా ఈ ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోగలదని కొందరు ఒక తప్పుడు అవగాహన యివ్వబడింది.

ప్రభుత్వ ప్రతినిధులు ఈ సభకు హాజరైనప్పటికీ సమావేశం పెలువరించిన అభిప్రాయాలు అంతగా మెదుకులు పట్టించుకోవాలనే ఆసక్తి కనబరచినట్లు లేదు. ప్రతినిధులు కూడా ఏదో 'పాలిడే మూడ్' లో వచ్చారు జరిపినట్లు కన్పడింది. వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తల అఖిలభారత సంఘ అధ్యక్షులు ప్రొఫెసరు ఎం. ఎల్. దంత్వాలా, గ్రామీణ విద్యుద్దీకరణపై చర్చలకు నాయకత్వం వహించిన డాక్టర్ నీలకంఠరావ్ పిరికొంతమంది మిత్రులు. ఈ సమావేశ ప్రధాన లక్ష్యమేమిటని ప్రశ్నించగా ఒక రకంగా ఆశ్చర్యపోయాను. ఈసమావేశం వల్ల పెద్దగా ప్రయోజనాలు ఉన్నట్లు వారే భావించినట్లు కన్పడదు.

గతంలో జరిగినటి 28 సమావేశాలు జరిగాయి. 30 వ సమావేశం వచ్చే సంవత్సరం జరుగుతుంది. ఆ సమావేశం ఎక్కడ జరుగాలనేది ప్రతినిధులకు అన్నింటికన్నా ఆసక్తిదాయకమైన అంశంగా ఉన్నట్లు ప్రతినిధులు వ్యాఖ్యలు చేయటం అక్కడ కన్పడింది.

జాఖడే ప్రసంగం

శ్రీ వి. ఎం. జాఖడే తన అధ్యక్షోపన్యాసంలో కొన్ని ఆసక్తిదాయకమైన అంశాలను వెల్లడించారు. రసాయనిక ఎరువులను అధికపరి

విశాలాంధ్ర

1970 జనవరి 22 గురువారం

ఎవరు నియంతలు?

సిండికేట్ నాయకులు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్ర పర్యటనలో ఒక మాటను పదే పదే పునశ్చరణ చేస్తున్నారు. తాము ప్రజాస్వామ్య రక్షకులమని, ప్రధాని నియంతగా వ్యవహరిస్తున్నారని.

నియంతృత్వం, వ్యక్తుల స్వభావాలనుబట్టి గాక, వారు అనుసరించే విధానాల ద్వారా ఏర్పడుతుంది.

సంజీవరెడ్డిగారే అంగీకరిస్తున్నట్లు జనసంఘ్‌తో సిండికేట్ చేతులు కలుపుతున్నది. స్వతంత్రపార్టీతో రాయబారాలు జరుపుతున్నది. ఈ కూటమికి ప్రాతిపదిక ఏది? వారి విధానాలేవి?

భారతదేశం లౌకిక రాజ్యంగా కొనసాటం జనసంఘానికి ఇష్టంలేదు. అలీన విధానాన్ని అనుసరించటం స్వతంత్రపార్టీకి సరిపడదు. వీరిద్దరితో కలిసిన సిండికేట్ కూటమి అధికారంలోకి వస్తే, లౌకిక స్వభావం, అలీన విధానం, రెండూ నశిస్తాయి. హిందూమత దురహంకారం మూర్తీభవించి, అమెరికాకు తొత్తుగా ఉయారైన ప్రభుత్వం భారత్‌లో ఏర్పడుతుంది.

ఇంతకుమించి నియంతృత్వం ఏముంటుంది?

జనసంఘంతో చేతులుకలిపితే దోషమేమిటి అని శ్రీ సంజీవరెడ్డి ప్రశ్న.

గత రెండుమూడేళ్ళుగా వివిధ ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన మతకలహాలకు హిందూమత దురహంకారమూ, అందుకు ప్రాతినిధ్యంవహిస్తున్న ఆర్. యస్. యస్.; జనసంఘ్‌లు కారణమని నిష్పాక్షిక పరిశీలకులందరూ అంగీకరిస్తున్నారు. అహమ్మదాబాద్ మతకలహాల నెత్తురు మరకలతో జనసంఘం, సిండికేట్‌లచేతులు పంకిలమై వున్నాయి. ఎంతకడిగినా మాయని మచ్చఅది.

ఇవన్నీ తెలిసికూడా సంజీవరెడ్డిగారు జనసంఘ్ కలయికను సమర్థిస్తున్నారంటే ఏమనాలి? ఉద్దేశపూర్వకంగా తెలిసి తెలిసి, ఈ దుష్టకూటమి నిజస్వరూపాన్ని కప్పిపుచ్చుతున్నారనే చెప్పాలి.

కర్తృత్వంలేని పెట్టుబడిదారీ దోపిడీని సమర్థించేపార్టీ స్వతంత్రపార్టీ. ప్రాథమిక హక్కులలో నమోదైన ఆస్తిహక్కు, ప్రతిసామాజిక సంస్కరణకు అడ్డువస్తున్నందున ఆ మేరకు, ఆహక్కును తొలగించాలనే ఆలోచనజరుగుతుంటే, రైతులను కూలీలనుచేయబోతున్నారని గగ్గోలు పెడుతున్నది సిండికేటు నాయకుడు నిజలింగప్ప.

ఆంధ్రలో 1955 మధ్యంతర ఎన్నికలలో స్వతంత్రపార్టీ నాయకుడు రంగాగారు లేవదీసిన నినాదమే ఇది.

సోవియట్‌రష్యా అడుగుజాడల్లో కేంద్రప్రభుత్వం నడుస్తున్నదని సంజీవరెడ్డిగారు సాగిస్తున్న దుష్ప్రచారంలోనూ ఆయన కొత్త తెలివితేటలేమీలేవు. స్వతంత్రపార్టీ నినాదాన్నే ఆయన వల్లిస్తున్నారు.

ఇలాంటి అభూత ప్రచారంద్వారా ప్రజలను మభ్యపెట్టే సిండికేట్ నాయకులు పేదరికాన్ని పారద్రోలటానికి దీక్ష వహిస్తున్నట్లు ప్రజలు నమ్మాలట?

భూస్వామ్య శక్తులు తదితర దోపిడీ వర్గాలు కాంగ్రెసు అనుచర వర్గంలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఆంధ్రలో ఇది మరీ నిజం. ఈ పునాది పైననే సిండికేట్ నాయకత్వం అవతరించింది. ప్రధానివర్గంలోనూ భూస్వామ్య శక్తులే బలంగా ఉన్నాయి. కనుక సిండికేట్‌వర్గాల పలుకుబడిని తక్కువ అంచనా వేయరాదు. వారిమాటలకు, ఎదురుమాటలు సమాధానమూ కాదు.

అధికారంలోవున్న ప్రధానివర్గం, బొంబాయి కాంగ్రెసు మహాసభ ఆర్థిక తీర్మానాలను సమర్థవంతంగా, సత్వరమే అమలు జరపటమే సిండికేట్ ప్రచారానికి సరైన సమాధానం. అలాకాక కేవలం మాటలతోనూ, ప్రచారంతోనూ సిండికేట్ కుట్రలను ఎదుర్కోగలమని ప్రధాని వర్గం భావించటం అత్యవంచన.

మంగళగిరి పంచాయతీ సమితి పాక్షిక విధానాలు

సమితి సభ్యుల నిశిత విమర్శ; బడ్జెట్ వాయిదా

(విశాలాంధ్ర విలేకరి)

మంగళగిరి, జనవరి 21

మంగళగిరి పంచాయతీ సమితిలో ఏ గ్రామానికి ఏది అవసరమో వర్గించి, నిష్పక్షపాతంగా తమయిష్టం వచ్చిన వారి అవసరాలు తీర్చే పాక్షిక విధానాలతో సమితి పాలన సాగుతున్నదని సమితి బడ్జెట్ సమావేశంలో పెనవల్లపాడి పంచాయతీ సర్పంచ్ శ్రీనాగళ్ళ రామకృష్ణయ్య విమర్శించారు.

ఈ సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటరామారెడ్డి అధ్యక్షతన యిటీవల జరిగింది

నంబూరు సర్పంచ్ శ్రీ తె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మరద దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు విషయమై పరిశీలనల్లో ప్రత్యేక సమావేశం జరుపుతామని, మూడునెలలయినా యింతవరకు సమావేశం జరపని సమితి అధ్యక్షుని చర్యను విమర్శించారు.

పాక్షిక పాలన కొత్త

మచ్చుతునక

శ్రీ యస్. రామకృష్ణయ్య మాట్లాడుతూ ఉక్కు గ్రామంలో స్కూలుబిల్డింగ్ పడిపోతుంటే దానికి పోటీ పెట్టేందుకు సమితిలో డబ్బు లేదంటూ, మరో గ్రామంలో స్కూలుకు సున్నం కొట్టేందుకు రు. 500 మంజూరు చేయటానికి తీర్మానాలు ప్రవేశపెట్టి కమిటీల్లో పాస్ చేయించుకొంటారు. ఇంతకంటే అక్రమపాలన ఏముంటుందన్నారు.

హరిజన టీచరుకు

ఊళ్లో ఇల్లు యివ్వనిస్థితి

కొ అఫర్ సర్పంచ్ శ్రీ బుల్లా అంజయ్య మాట్లాడుతూ నిత్యం హరిజనోద్ధరణ గురించి కబుర్లు చెప్పే సమితి దాష్టీకాలు. వెనుకబడిన జాతుల సముద్ధరణకే తమ జీవితం అంకితం చేశామని చెప్పుకొనే స్థానిక జాతీయసభ్యుని స్వగ్రామంలో శ్రీ పురి నాగేశ్వరరావు అనే హరిజన టీచరుకు రెండు నెలలు జీతపత్రం చేయి వుంచేందుకు ఇల్లు దొరకలేదన్నారు.

అలాగే హరిజన బాలికలకు మంగళగిరిలో నిర్వహించే రుద్రుడు మెమన్ ట్రైనింగ్ సెంటరులో గత నాలుగు నెలలుగా గుడ్డుకు లేక కాగితాలు తెచ్చుకొని కత్తిరించుకొంటున్నారు. హరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర నేలరూపాయలుకు పెరుగుతున్నదనిచెప్పే సమితి వాచ్యులఇదేమేనట్టియగినదు అన్నారు.

శేషాద్రి సర్పంచ్ శ్రీ చదలవాడనరసారావు కూడా మాట్లాడారు.

బడ్జెట్ వాయిదా

తర్వాత 1970-71 అంచనాల బడ్జెట్‌ను 1969-70 సవరణ బడ్జెట్‌ను వాయిదావేస్తూ తీర్మానించారు.

అస్తిహక్కు పై జరిగే దగాకోరు ప్రచారం

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

1955లో ఆంధ్రలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టికి వ్యతిరేకంగా సామాన్య రైతాంగాన్ని, చిన్న చిన్న వర్తకులనూ రెచ్చగొట్టేందుకు చేసిన దుష్ప్రచారం అందరికీ గుర్తుండేవుంటుంది. ఎకరం, అరెకరం గూడా తనదనే ఆస్తిలేకుండా సర్వం లాక్కుంటారనీ, యాజమాన్యపు పైకప్పు నాళ్ళుండరనీ పీకలు తెగ్గోస్తారనీ ప్రచారం చేశారు. వ్యక్తులపేరా వ్యంగ్య చిత్రాలు వేశారు.

ఇంత ప్రచారం చేసిన కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన మనుషులు నుంచి సామాన్య రైతుల మీదా, చిన్న చిన్న వ్యాపారులమీదా పన్నుభారం ఎంత పెంచింది అందరికీ తెలిసిన విషయమే. గుత్త సంస్థలు పెరిగి పెద్దమొత్తంలోనూ వీరి వల్లని పీక క్రిందనే జరిగింది.

తరిగి ఈ నాడు ఆ గుత్తసంస్థల ప్రయోజనాలను ఎరుకలించేందుకు అస్తిహక్కు సమస్యపై రైతాంగాన్ని భయపెట్టే ప్రచారం పెద్దమొత్తం చేస్తున్నారు.

రాజ్యాంగంలోని 19 వ నిబంధన సవరణవల్ల రైతాంగానికి జరగబోయే అపకారం ఈ నాడు కించిత్తు పుండరోకం వీరికి తెలిసినూగా ఈ ప్రచారం చేస్తున్నారు రైతులను కొట్టిపారి భూములు గూడా ఇక మిగలవనీ, వారు దానివల్ల దినమారికి పోతానీ వారి ప్రచారం.

1955 లో పార్లమెంటు ఆమోదించిన 4వ సవరణ ద్వారా రాజ్యాంగంలో 31 (ఆ), 31 (అ) చేర్చబడ్డాయి. ఈ సవరణ ద్వారా జమీందారీ విధానం రద్దు మాత్రమేగాక, ఆస్తి హక్కుపై ప్రధానమయ్యే వ్యవసాయ సాంఘిక సంక్షేమానికి సంబంధించిన శాసనాలేవీ 14, 19, 31 నిబంధనలవల్ల అడ్డుకొనబడవనే అవకాశం లేకుండా చేశారు. ఈ నిబంధనల వివరణంతో బయటికి లాగారు. 31 (అ) నిబంధనలో ఈ అంశాలున్నాయి

* ప్రభుత్వం అవసరమనుకుంటే ఒక ఎస్టేటును గాని, దానికి సంబంధించిన హక్కులనుగాని స్వాధీన పరచుకున్నా.

* సమిష్టి ప్రయోజనం కొరకుగాని, సక్రమ నిర్వహణ నిమిత్తంగాని ఒక నిర్ణీత కాలం మేరకు ఒక ఆస్తిమీద అజమాయిషీ తీసుకున్నా.

* కార్పొరేషన్ల మేనేజింగు ఏజంట్లూ, కార్యదర్శులూ, కోశాధికారులూ, మేనేజింగు డైరెక్టర్లూ, డైరెక్టర్లూ, మేనేజరుల అధికారాలను మార్చుచేసేందుకూ, తొలగించేందుకుగాని, వాటాదారుల వోటు హక్కులను మార్చేందుకుగాని —

ఇంగనులు, నూనె నరిశోధనలకు సంబంధించిన ఒప్పందాలకు, కర్మాగారాలకు సంబంధించి మార్చుగాని, రద్దుగాని, గడువుపొడిగించడం వాటిని రద్దుచేయటం విషయంలోగాని —

14, 19, 31 నిబంధనలవల్ల సంక్రమించిన హక్కులను కుదించే ధర్మగా చెప్పి పై అంశాలకు సంబంధించే శాసనాలు చెల్లనేరవనటానికి వీలులేదు

అయితే ఇలాంటి శాసనం శాసనపరంగా అమోదించాలనేపుంది వ్యక్తిగతంగా నేర్పుచేసుకునే భూములవిషయంలో గరిష్ఠపరిమితి చట్టాలకు లోబడిన

భూమి ఖరీదునకల్లో మార్కెట్‌విలువలో నష్టపరిహారం చెల్లించాలనిగూడా వుంది.

వ్యవసాయ భూములకు సంబంధించి చట్టాలు ఏవైనా చేయదలచుకుంటే 1955 లో ఆమోదించబడిన సవరణ ప్రకారం రాజ్యాంగంలో చేర్చబడిన 31 (అ) నిబంధనలోనే శాసనపరంగా, పాక్షికంగానూ అధికారం సంక్రమించింది. దీనికి 14, 19, 31 నిబంధనలేవీ అడ్డుకావుండా చేయబడ్డాయి. అలాంటి పరిస్థితుల్లో ఈనాడు 19 వ నిబంధన సవరించబడటంవల్ల వ్యవసాయ భూములకు 1955 నుండి లేని అదనపు ప్రయోజనం ఏమి రాలేదనేవిషయం ఎవరికైనా అర్థమవుతుంది

31 (అ) నిబంధన క్రింద దాని ఆస్తులను మాత్రమే ఈ కొత్త సవరణ మూలంగా వర్తిస్తుంది. 19వ నిబంధన ద్వారా ఇతర ఆస్తులకు ఈ నాడే కలిగివున్న రక్షణను వ్యవసాయ భూముల విషయంలో 1955 లోనే రద్దు చేయబడ్డాయి

ఈ సవరణ చేసి యిన కారణమైనా దీనికి సమర్థింపు ఏదీగూడా అర్థంతరం చెప్పకపోయినా ఈనాడు చిన్న రైతుల భూమి పుట్టా పోతుందనే ప్రచారంచేస్తున్నారంటే ఇది ఆయనవైఖరాన్ని మాత్రమే తెలియజేస్తుందని చెప్పాలి.

గుత్త సంస్థల ఆస్తిపాస్తులను అదుపులో వుంచాలని చేస్తున్న ఈ నాటి ప్రయత్నాలను ఈ విధంగా వక్రంగా చిత్రించి రైతాంగాన్ని బాధ. దిగ్రాల సంరక్షణార్థం సమీకరించే 'మంత్ర' కార్యం చేపట్టారు సిండికేట్ నాయకులు.

గుత్త సంస్థలను బాహాటంగా బలపరిస్తే పుట్టగతులు దొరకవని తెలిసి ఇలాంటి వక్రోక్తి ప్రచారానికి దిగారు. ఒక పైపున వట్టిగా ఆస్తులను పరిమితిత్తుండా అంటూనే మరో పైపు ఈ ప్రచారం చేయడంలో వీరి కపట వేషం బయటపడిస్తోంది.

ఉత్తర ప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ కపూర్ ఈ నెల 1 వ తేదీ నేషనల్ హెరాల్డు పత్రికలో వ్రాసిన ఈ దిశగల విషయాలు చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

"నిజానికి, రాజ్యాంగ చట్టానికి సంబంధించిన 31 ఎ, 31 బి నిబంధనలను ప్రవేశపెట్టడం మూలంగా, గ్రామీణ రంగంలో ఆస్తికి సంబంధించిన ప్రాథమికహక్కు దాదాపు రద్దుపై లోయింది. ఈ నిబంధనల్లోని అంశాలు, గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టుచే బలోపేతంగా ఉదహరించబడ్డాయి. 14, 19, 31 వ నిబంధనల్లో ఏకీకృతమైన ప్రాథమిక హక్కుల అవరోధాన్ని తొలగించి, వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టడం. 'ఎస్టేట్లను' సంబంధించిన అస్తిహక్కులను పునర్వ్యవస్థీకరించటానికి రాష్ట్రశాసనసభలు స్వేచ్ఛగా పూనుకోవచ్చు. 'ఎస్టేట్' అనే పద నిర్వచనంలోనూ రాలా విస్తృత కలిగివుండేలా చేయడం, గ్రామీణరంగంలో అస్తిహక్కులను నిర్మూలం చేసే స్వేచ్ఛనూ రాష్ట్ర శాసనసభలకుంది. అలాంటప్పుడు, పట్టణ వాసి, పారిశ్రామిక ఆస్తులపై పైకం విధించే నిర్బంధాలను విధించే అధికారం రాష్ట్ర శాసనసభకుండక పోవటానికి సహేతుకమైన కారణమేమీ ఉన్నట్టు కనిపించటంలేదు

గ్రామీణరంగంలో అస్తిహక్కులకు లేని పవిత్రత ప్రమాణాలు, పట్టణ వాసులకు కున్నాయని చెప్పలేము. మామూలు ప్రమాణాల ప్రకారం నా మమాత్రపు నష్టపరిహారమిచ్చి, జాగీర్దార్లకు, తాలూకాదార్లకు, జమీందార్లకు చెందిన బహ్మాండమైన ఆస్తిపాస్తులను వశంచేసుకోటానికి రాజ్యాంగ సూత్రాలు అడ్డం రానప్పుడు, పట్టణ పాంతాల్లోనూ, యితరత్రానూ విస్తారమైన ఆస్తిపాస్తులకు రక్షణయివ్వవలసిన అవసరమేమిటో బోధపడదు"

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పిన దిగువ విషయాలుగూడా దృష్టిలో

(మిగతా 3 వ పేజీలో)

ఎ.ఐ.టి.యు.సి. సభలు జయప్రదానికై విస్తృత ప్రచారం

బాపట్ల తాలూకాలో

బాపట్ల, జనవరి 21

గుంటూరులో జరగనున్న ఎ.ఐ.టి.యు.సి. మహాసభ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని బాపట్ల తాలూకా పెనమంటిపాడు కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో జరగబోయే సమావేశం నిర్ణయించింది.

ఈనెల 18 న శ్రీ కోపల్లె సుబ్బారావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

జిల్లావ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బి.కృష్ణానందంగారి రిపోర్టుపై చర్చించారు.

పార్టీ సభ్యత్వం పూర్తిచేయాలని ఈసమావేశం నిర్ణయించింది.

జూపూడి గ్రామ

జనరల్‌బాడీ నిర్ణయం

ఎ. ఐ. టి. యు. సి. మహాసభ జరుగు ప్రచారానికై వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం సాగించాలని చివరిరోజు జరిగిన ప్రచారానికు 100 మందిని సమీకరించాలని జూపూడి గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం ఈనెల 14 న శ్రీయూతుల సీతారామయ్య అధ్యక్షత జరిగింది సమావేశంలో శ్రీ కృష్ణానందం జిల్లాపార్టీ నిర్ణయాలను, ఎ. ఐ. టి. యు. సి. మహాసభ ప్రాముఖ్యతగూర్చి వివరించారు.

పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, విశాలాంధ్ర పత్రికల గురించి నిర్ణయాలు తీసికొన్నారు.

లఘు పరిశ్రమల ఆవశ్యకత

అస్సాం గవర్నరు విజ్ఞప్తి

గౌహతి, జనవరి 20

అస్సాంలో పరిశ్రమలు స్థాపించాలని, అస్సాం గవర్నరు బి. కె. నెహ్రూ నేడు లఘు పరిశ్రమల రోడ్డును అభ్యర్థించారు.

లఘు పరిశ్రమల్లోకి 20వ వార్షికోత్సవానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ లఘు పరిశ్రమల ప్రాముఖ్యతను గురించి ఆయన చెప్పారు.

లఘు పరిశ్రమల మూలంగా జాతీయ ఆదాయం త్వరితగతిని అభివృద్ధి చెందిందని కూడా ఆయన అన్నారు.

ఐ. ఎ. ఎస్. పరీక్షలకు శిక్షణా ఏర్పాట్లు

ఉస్మానియా యూనివర్సిటీచే

హైదరాబాద్, జనవరి 20

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఐ. ఎ. యస్; ఐ. ఎస్. యస్; ఐ. పి. ఎస్. పరీక్షలకు హాజరైనే ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు యూనివర్సిటీ ప్రతిపాదనలో వున్నాయి.

ఈ శిక్షణా బ్యాచ్‌లు సెప్టెంబరులో ప్రారంభం అవుతాయి. ఈ శిక్షణను విద్యార్థులను ఎన్నుకోవటం ఇంటర్వ్యూలో వారు చూపిన ప్రతిభను బట్టి వుంటుంది.

రాజమండ్రిలో శ్రీ సంజీవరెడ్డిసభ

సిండికేటు వ్యతిరేక నినాదాలు, గందరగోళంతో సభ ముగింపు

రాజమండ్రి, జనవరి 21

'ఆంధ్ర పేపరు మిల్లును మార్వాడీ కోటీశ్వరులకు అప్పజెప్పిన ద్రోహి "సంజీవరెడ్డి డౌన్ డౌన్" అని రాజమండ్రిలో శ్రీ సంజీవరెడ్డి బహిరంగసభలో వేలాది ప్రజలు నినాదాలు చేశారు.

రాజమండ్రి పట్టణ సిండికేట్ అధ్వర్యాన జనవరి 18 వ తేదీన జరిగిన సభ జరిగింది. ఈ సభకు సర్దుమెలకు డాక్టర్ కర్నల్ డి. యస్. రాజా అధ్యక్షత వహించారు. (సంగ్రహంగా ఇదివరకే ఈ వార్త ఇచ్చాం! మరికొన్ని వివరాలు ప్రచురిస్తున్నాం).

సభకు ప్రధాన వక్త డాక్టర్ కర్నల్ డి. యస్. రాజా ప్రసంగిస్తూ ఢిల్లీలోని కాంగ్రెసు పార్టీ ఆఫీసు భవనంలో శ్రీ వెంకటసుబ్బయ్య వుండగా ఇందిరాగాంధీ వారి మీదికి అనరాని మాటలు అని అల్లరి చేయించిందని అనగానే సిండికేట్ అనుయాయులు కొందరు ప్రథమంలో ఇందిరాగాంధీ-డౌన్-డౌన్" అంటూ నినాదాలు యిచ్చారు.

వెంటనే "సంజీవరెడ్డి డౌన్, డౌన్" అంటూ నినాదాలతో ప్రజలు లేచారు దాంతో డాక్టర్ రాజా ఉపన్యాసం కొనసాగలేక పోయింది ప్రజల్లో ఆగ్రహావేశాలు పెచ్చరిల్లాయి.

"ఇందిరాగాంధీ ఏమి చేసిందో తెలుసుకోవాలి" అని తిరిగి డాక్టర్ రాజా అనగానే మరింత గగ్గోలు పెరిగింది.

సిండికేట్ కార్యకర్తలు తమ అల్లరి గూండాల అల్లరి అని కిరాయివాళ్ళ అల్లరిని ఎదుర్కొనటంతో పరిస్థితి విషమించింది. సిండికేటు వ్యతిరేక నినాదాలు మిన్నుముట్టాయి.

అనగానే జనంలో కలకలం బయలుదేరింది సభలోనుండి పెద్దఎత్తున సంజీవరెడ్డివ్యతిరేక నినాదాలు వచ్చాయి. సంజీవరెడ్డి ఉపన్యాసం కొనసాగించలేక పోయారు.

ఇంతలో రిజర్వు పోలీసులు ఉక్కు బోటీలు పోలీసులు సశస్త్రదళ చట్టూ వలయంగా నిలబడ్డారు.

"సంజీవరెడ్డీ! నేను మిల్లును అమ్మి వేశాను. నువ్వు అడ్డుకుంటావా? డి. ఎస్. రాజా రాజీనామా ఇచ్చాలి" అని కేకలు చెలరేగాయి

ఈ స్థితిలో ఎవ్వరూ ఎట్టి విజ్ఞప్తులు చేసినా పరిణామం లేకపోయింది. సాయంకాలం 5½ గంటలకు ప్రారంభమైన సభ 7 గంటలవరకు గలాటాతో సాగింది క్రమంగా రాళ్ళతోపాటు చెప్పులు కూడా వేదికపై విసిరేశారట్లాయి

తిరిగి 8 గంటల ప్రాంతంలో ప్రజల వ్యతిరేక నినాదాల మధ్య సంజీవరెడ్డి ప్రసంగం కొనసాగించారు.

విదిలూపాయలు కిరాయి పుచ్చుకొనే దమ్మ గూండాలు చేలాది ప్రజలను భీకరాకారం చేస్తున్నారు. మీ కిరాయికి తగినట్లుగా అల్లరి చేశారు. మీకు కూలి గిట్టింది ఇంక వెళ్ళి పొండి "అని శ్రీసంజీవరెడ్డి అనగానే-తిరిగి సిండికేట్ వ్యతిరేక నినాదాలు దిక్కులు మార్మోగాయి.

వేదికపైకి విపరీతంగా రాళ్ళు చెప్పులు వచ్చాయి

"నేను ముఖ్యమంత్రిగా వుండగా నన్ను గౌరవించారు. ఈనాడు పార్టీకన్నా నన్నిట్లా లైసెన్సులు అడిగినట్లు ప్రవర్తిస్తున్నారు."

"నేనమిల్లు ఎవరు అన్నారు ఏ ప్రమత్తంగా ఇచ్చినట్లో ఆలోచించాలి ఇది గూండాల మైదానం కాదు" అని సంజీవరెడ్డి అనగానే వేదికపైనుండి రాళ్ళు చెప్పులు అడికంగానొచ్చాయి

"ఇందిరాగాంధీ కమ్యూనిస్టులతో పొత్తు కలిసింది" అని . ఇందిరాగాంధీ రష్యాతో చేతులు కలుపుతోంది" అని శ్రీ సంజీవరెడ్డి అనగానే సభ అల్లకల్లోలమైంది. ఇక సంజీవరెడ్డి ప్రసంగించలేకపోయారు.

ఇంతలో రిజర్వు పోలీసులు ఉక్కు బోటీలు పోలీసులు సశస్త్రదళ చట్టూ వలయంగా నిలబడ్డారు.

"సంజీవరెడ్డి! మీరు మిల్లును అమ్మి వేశారు. నువ్వు అడ్డుకుంటావా? డి. ఎస్. రాజా రాజీనామా ఇచ్చాలి" అని కేకలు చెలరేగాయి

ఈ స్థితిలో ఎవ్వరూ ఎట్టి విజ్ఞప్తులు చేసినా పరిణామం లేకపోయింది. సాయంకాలం 5½ గంటలకు ప్రారంభమైన సభ 7 గంటలవరకు గలాటాతో సాగింది క్రమంగా రాళ్ళతోపాటు చెప్పులు కూడా వేదికపై విసిరేశారట్లాయి

తిరిగి 8 గంటల ప్రాంతంలో ప్రజల వ్యతిరేక నినాదాల మధ్య సంజీవరెడ్డి ప్రసంగం కొనసాగించారు.

విదిలూపాయలు కిరాయి పుచ్చుకొనే దమ్మ గూండాలు చేలాది ప్రజలను భీకరాకారం చేస్తున్నారు. మీ కిరాయికి తగినట్లుగా అల్లరి చేశారు. మీకు కూలి గిట్టింది ఇంక వెళ్ళి పొండి "అని శ్రీసంజీవరెడ్డి అనగానే-తిరిగి సిండికేట్ వ్యతిరేక నినాదాలు దిక్కులు మార్మోగాయి.

వేదికపైకి విపరీతంగా రాళ్ళు చెప్పులు వచ్చాయి

"నేను ముఖ్యమంత్రిగా వుండగా నన్ను గౌరవించారు. ఈనాడు పార్టీకన్నా నన్నిట్లా లైసెన్సులు అడిగినట్లు ప్రవర్తిస్తున్నారు."

"నేనమిల్లు ఎవరు అన్నారు ఏ ప్రమత్తంగా ఇచ్చినట్లో ఆలోచించాలి ఇది గూండాల మైదానం కాదు" అని సంజీవరెడ్డి అనగానే వేదికపైనుండి రాళ్ళు చెప్పులు అడికంగానొచ్చాయి

"ఇందిరాగాంధీ కమ్యూనిస్టులతో పొత్తు కలిసింది" అని . ఇందిరాగాంధీ రష్యాతో చేతులు కలుపుతోంది" అని శ్రీ సంజీవరెడ్డి అనగానే సభ అల్లకల్లోలమైంది. ఇక సంజీవరెడ్డి ప్రసంగించలేకపోయారు.

ఇంతలో రిజర్వు పోలీసులు ఉక్కు బోటీలు పోలీసులు సశస్త్రదళ చట్టూ వలయంగా నిలబడ్డారు.

"సంజీవరెడ్డీ! నేను మిల్లును అమ్మి వేశాను

వార్సాలో చైనా-అమెరికా చర్చలు

వార్సా, జనవరి 20

అమెరికా, చైనా రాయబారులమధ్య నేడిక్కడ చర్చలు జరిగాయి. రెండుసంవత్సరాల తరువాత. రెండు దేశాలమధ్య వ్యూహాత్మక ఆయుధాల చర్చలు జరుగుతుం ఇది ప్రథమం. చర్చలు గంటసేపు జరిగాయి

చర్చలు ప్రయోజనకరంగా జరిగాయని సమావేశానంతరం అమెరికా రాయబారి తెలియజేశారు.

అమెరికా ప్రతినిధి వర్సానికి వార్సాలో వి అమెరికా రాయబారి వాల్టర్ జె. సోస్నిక్ నాయకత్వం వహించారు. చైనీస్ ప్రతినిధి వార్సాలోని చైనా రాయబారి వ్యవహారాల మంత్రి లియాంగ్ నాయకత్వం వహించారు. వచ్చే సమావేశం తేదీని పరస్పర సంప్రదింపుల ద్వారా నిర్ణయించాలని రెండు పక్షాలు అంగీకరించాయి.

పరస్పర ఆసక్తిదాయకమైన విషయాలను చర్చించామని, చర్చలను రహస్యంగా ఉంచాలని ఉభయపక్షాలు అంగీకరించాయని అమెరికా రాయబారి తెలియజేశారు.

అమెరికా రాయబారి, చైనా రాయబారి వ్యవహారాలమధ్య వార్సా రాయబారి కార్యాలయం నేడు రాత్రి ప్రకటించింది.

డి. ఎం. కె. పట్ల మార్క్సిస్టుల వైఖరి

(వి. పి. ఎ. విలేకరి)

మద్రాసు, జనవరి 20

తమిళనాడులోని డి. ఎం. కె. ప్రభుత్వానికి విదేశీనాణాలపూర్వక లోన్లు ఇవ్వాలన్న ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యవర్గం నిశ్చయించింది.

అయితే శ్రీ శంకరయ్య, రాజ్యసభ్య హన్మంతయ్య, వి. కె. కోదండరామన్‌ల నాయకత్వాన ఒక వర్గం, డి.యం.కె తో సాధ్యమైనంతవరకు సంబంధాన్ని తెంచుకోవాలని కోరింది.

డి.ఎం.కె. మార్పుమ్య అనుకూల, పెట్టుబడిదారుల అనుకూలపార్టీగా వ్యవహరిస్తున్నదన్న "వాస్తవ పరిస్థితిని అంగీకరిస్తూనే త్వరపడి ఎటువంటి నిర్ణయం తీసుకోవలదని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీపి. రామమూర్తి సలహా ఇచ్చారు. డి. ఎం. కె. కార్యకర్తలు మౌఖికంగా అతివాద భావాలు కలవారని. డి. ఎం. కె. నాయకత్వం అపార్టీ కార్యకర్తల "వ్యంద్య ప్రమాణాలను" మార్క్సిస్టుపార్టీ బహిర్గతం చేయాలని, డి. ఎం. కె. తో రాజకీయ మైత్రి వద్దనూ అదే సమయంలో ఆ పార్టీ తప్పులేనిన చోట విమర్శించడం కొనసాగించాలని భావించారు.

డి. ఎం. కె. గనుక బహిరంగంగా మార్క్సిస్టుపార్టీ పట్ల శత్రుత్వ వైఖరి తీసుకుంటే, తమ వైఖరిని పునఃపరిశీలించడం సమంజసంగా వుంటుందని రామమూర్తి చెప్పారు. మార్క్సిస్టుపార్టీని డి. ఎం. కె. అగ్రనాయకులు కొందరు విమర్శించినప్పటికీ, మార్క్సిస్టుపార్టీలో సంబంధాల విషయాన్ని డి. ఎం. కె. నమ్మకం తీసుకోలేదని రామమూర్తి అన్నారు.

డి. ఎం. కె. పట్ల మిత్రత్వ వైఖరిని విమర్శించాలన్న అభిప్రాయం రాసీయమైనదానే బహిరంగ వేదికనుండి ఆ పార్టీ నాయకత్వాన్ని బహిర్గత పరచాలన్న వ్యూహమైన పద్ధతిని రామమూర్తి ఆమోదించారు శ్రీ కామరాజ్ నాయకత్వానగల కాంగ్రెస్ డి. ఎం. కె. పట్ల విమర్శనా దృష్టితోనూ అమిత వైఖరితోనూ వుంటే, మేము విమర్శనా దృష్టితోనే వుంటాం. అయితే మిత్రత్వాన్నే కొనసాగిస్తాం. డి. ఎం. కె ప్రభుత్వ చర్యల స్వాస్థ్య అనుచరం. పెట్టుబడిదారీ అనుకూల విధానాలను వ్యతిరేకంగా కార్యకలాపాన్ని, రైతాంగాన్ని సంఘటితపరుస్తూ చేయడం కొనసాగిస్తాం. ఈ న్యాయబద్ధమైన పాత్ర గనుక మా సంబంధాలను పునఃపరిశీలించుకోవలసిన పరిస్థితికి చేరితే అప్పుడు పునఃపరిశీలిస్తాం" అని రామమూర్తి చెప్పారు.

మార్క్సిస్టుపార్టీ కార్యకర్త మృతి

తిరువనంతపురం, జనవరి 21

కేరళకు ఉత్తరంగా 40 మైళ్ళదూరంలో వున్న తెలియాడ్‌లో, మార్క్సిస్టులకు, కేరళ కాంగ్రెసు మధ్యజరిగిన సంఘర్షణలో శివరామన్ అనే మార్క్సిస్టుపార్టీ కార్యకర్త మరణించాడు.

ఎలుకను సంబంధించిన తగాదాలో ఆయన మరణించినట్లు ఇక్కడి కందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

(వేలుడు వస్తువు వల్ల శివరామన్ గాయపడి, మరణించినట్లు తెలుస్తున్నది.

మార్క్సిస్టుల చేటీ దుకాణానికి నిప్పు

అలప్పి, జనవరి 20

ఇక్కడికి సమీపంలో వున్న పూనపుర గ్రామంలో కొంత మంది మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు ఒక టీ దుకాణానికి గత రాత్రి నిప్పంటించారని. ఎగసగానున్న జ్వాలలలోని వరిపైపుగా దొన్నంగా రోయిలోని పోయారని తెలుస్తున్నది.

పరిపైపు కోత విషయంలో అంతకు ముందే మార్క్సిస్టు కార్యకర్తలకు, రైతులకు తగాదాలున్నట్లు పోలీసులు తేలుసు సమాచారం చేయుచున్నారు.

జార్డాన్‌పై ఇజ్రాయిల్ దాడి

అమ్మాన్, జనవరి 21

జోర్డాన్‌లోని పశ్చిమరంగంలో జోర్డాన్-ఇజ్రాయిల్ దళాల మధ్య పోరు పోరాటం జరుగుతున్నదని జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

రాంబులలోను, పిరంగులలోను ఇజ్రాయిల్ సైన్యం యుద్ధ విమాన రేఖను దాటి రావటంతో యుద్ధం ప్రారంభమయింది. భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలప్పుడు మొదలై రెండు వరకు మధ్య భీకర జరుగుతున్నది.

యుద్ధంలో ఎంత మంది గాయపడింది, ఇజ్రాయిల్ సైన్యంలో ఎంత మంది పుట్టుక ప్రతినిధి తెలియజేయలేదు.

కోయంబత్తూరులో సిండికేటు కార్యకర్తల అరెస్టు

శ్రీ కక్కన్ ఖండన

మద్రాసు, జనవరి 21

కోయంబత్తూరులో శాంతిభద్రతలను ఉల్లంఘిస్తూ ఎనిమిది కాంగ్రెసు కార్యకర్తలను అరెస్టుచేసిన పోలీసులపై, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సత్వరచర్యలు తీసుకోకపోతే సిండికేటు కాంగ్రెసుపార్టీ శాంతిభద్రతలను పరిక్షీణంచడానికి ఆందోళన జరపగలదని ఎమర్జెన్సీ సిండికేటు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. కక్కన్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల అరెస్టులు అత్యంత దివాకరమని, అసలు మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామా అని ప్రశ్నించారు.

శ్రీ కామరాజ్ డిమాండ్

కాంగ్రెసు కార్యకర్తల అరెస్టులపై విచారణ జరపవలసిందిగా శ్రీ కామరాజ్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధిని డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీలో వీడియో హాలు

న్యూఢిల్లీ, జనవరి 21

50 మందికి వసతి సౌకర్యం లభించే విధంగా ఢిల్లీలో ఒక వీడియోహాలు ఏర్పాటు చేయబడనున్నది.

దీని నిర్మాణానికి రు. 44 వేలు ఖర్చు అవుతుంది 11 సాంఘిక సంక్షేమ పథకాలలో యిదొకటి. మొత్తం పథకాలకు రు.6.50 లక్షలు ఖర్చు అవుతుంది.

మొత్తం పథకాల నిర్మాణం ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తికావలసి వుంటుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ గోష్ఠి

హైదరాబాదు, జనవరి 21

ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘం, అనుబంధ కళాశాల అధ్యాపకుల సంఘం, హైదరాబాదు హక్కుల కమిటీ ఆధ్వర్యాన "ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వయంప్రతిపత్తి" అనే అంశంపై రెండు రోజుల గోష్ఠి జరిగింది. విశ్వవిద్యాలయ పరిపాలన, విద్యా విధ్యాహక్కులో ప్రభుత్వం క్రమేణా జోక్యంచేసుకోంటూన్నదనీ, అది ప్రజాస్వామికమనీ ఎంచుకుని యువక అధ్యాపకులు ప్రసంగిస్తూ తెలిపారు.

డ్రాప్‌అయిపోయే గ్రాంట్లను పట్టుబట్టడం చెయ్యాలని గోష్ఠిలో డిమాండ్ చేశారు.

సైన్స్ ఛాన్సలర్ల నియామకం విషయంలో మధ్యస్థ ప్రముఖుల విద్యావేత్తలను సెనేట్ నియమించాలని. వారిలోంచి ఒకరిని సైన్స్ ఛాన్సలర్‌గా, ఛాన్సలర్ నియమించాలని సూచించారు.

విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తి ఒకరోజున మూర్ఛమేకాదు. అది లక్ష్యంకావాలని గోష్ఠిని ప్రారంభిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ రాజా నారాయణ గోష్ఠిని ప్రారంభిస్తూ చెప్పారు.

డాక్టర్ యస్. వి. సుబ్బారావు, డాక్టర్ గొండయ్యలు వివిధ అంశాలపై ప్రసంగించారు.

సంప్రతింపుల ద్వారా తెలంగాణా సమస్యను పరిష్కరించాలి

రాజారామేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 20

వర్షాలు, సంప్రతింపులద్వారా తెలంగాణా సమస్యకు తక్షణమే పరిష్కారాన్ని కనుగొనడానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలంగాణా అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ శ్రీ పి. రాజారామేశ్వరరావు నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యంలో దేన్ని సాధించాలన్నా చర్చల ద్వారానే సాధించగలమని శ్రీ రాజారామేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం అనవసర చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

ఆందోళనకర సమస్యలను పరిష్కరించడానికి చర్యలనూ, సంప్రదింపులనూ సూచిస్తున్న ప్రభుత్వ విధానాన్ని శ్రీ రాజారామేశ్వరరావు విమర్శించారు.

తెలంగాణా సమస్యకు సర్వసమ్మతమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు కేంద్ర తక్షణ తగు చర్యలు చేపట్టాలని తమ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం ఢిల్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించిందని కూడా ఆయన ప్రకటించారు.

భారత్‌లోని భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్నిర్మాణం జాతి సమైక్యతకు దోహదమేమీ చేయలేదని శ్రీ రాజా రామేశ్వరరావు ప్రకటించారు.

అగ్ని ప్రమాదం

శ్రీనగర్, జనవరి 20

సఫాకాల్‌లో ఈ దినం ప్రొద్దున ఒక ఇంటికి నిప్పంటుకుని 8 మంది మరణించారు. ఇంకా 6 గురికి తీవ్ర గాయాలు తగిలాయి.

బెంగాల్ ఐక్యసంఘటనలో ఐక్యతాసాధనకు పథకం

ఫార్వర్డ్‌బ్లాక్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

కలకత్తా జనవరి 20

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని విచారించేందుకు బుధవారం రాత్రి ముగ్గురుముగ్గురు పథకాన్ని ఒక దానిని రూపొందించడం జరిగిందని రాష్ట్ర ఫార్వర్డ్‌బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ ఘోష్ తెలియజేశారు.

ఈ రోజు అంతా వివిధ పార్టీల నాయకుల మధ్య సంప్రదింపులవారణపై చర్చలు జరిగాయి.

శ్రీ హెచ్. యా రోజు, శ్రీ మహన్‌పాల్ (ఆర్.యస్.పి) సుశీల్‌కుమార్‌ధారా (బంగ్లా కాంగ్రెసు), బిద్‌యాబోస్ (పి.యస్.పి) లతో చర్చలు జరిగాయి. వార్షమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ జ్యోతిబసు (మార్క్సిస్టు పార్టీ), త్రిదిబ్‌చౌధరి (ఆర్. యస్. పి.), మహన్‌పాల్, విజితాదాసుగుప్తా (లోక్ సేవక్ సంఘ్)ల మధ్య చర్చలు జరిగాయి.

అంతకుముందు ఆదివారం ఆయన మరణించినట్లు ఇక్కడి కందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

(వేలుడు వస్తువు వల్ల శివరామన్ గాయపడి, మరణించినట్లు తెలుస్తున్నది.

మార్క్సిస్టులచే టీ దుకాణానికి నిప్పు

అలప్పి, జనవరి 20

ఇక్కడికి సమీపంలో వున్న పూనపుర గ్రామంలో కొంత మంది మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు ఒక టీ దుకాణానికి గత రాత్రి నిప్పంటించారని. ఎగసగానున్న జ్వాలలలోని వరిపైపుగా దొన్నంగా రోయిలోని పోయారని తెలుస్తున్నది.

పరిపైపు కోత విషయంలో అంతకు ముందే మార్క్సిస్టు కార్యకర్తలకు, రైతులకు తగాదాలున్నట్లు పోలీసులు తేలుసు సమాచారం చేయుచున్నారు.

సి.బి.గుప్తా ప్రభుత్వ పతనం తప్పదు

కాంగ్రెస్ అధ్యక్షుడు జగ్‌జీవన్‌రాం ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా పార్టీనాయకునిగా శ్రీ కమలాపతి త్రిపాఠీని ఎన్నుకున్న సమావేశానికి హాజరైన సభ్యులసంఖ్యనుబట్టి శ్రీ సి. బి. గుప్తా మంత్రివర్గాన్ని తొలగదోయడం తమపార్టీకి కష్టంకాదని తానుభావిస్తున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

అయితే శాసనసభ సమావేశం అయ్యే వరకు తాత్సారం చేయవలసివస్తుందని తెలిపారు.

మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి బీహార్, మరికి ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ప్రయత్నాలు అని ఒకవిలేకరి వ్యక్తంచగా ఇప్పుడే ఏ విషయం చెప్పడం తొందరపాటు కాగలదన్నారు.

బీహార్‌లో త్వరలో తమ పార్టీ నాయకత్వాన మిశ్రమ ప్రభుత్వం ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు. బీహార్ శాసనసభలో తమకు మెజారిటీ సభ్యుల మద్దతు వుందన్నారు. కాంగ్రెస్ శాసనసభాధ్యక్షుడు శ్రీ దరోగారాయ్ సంకీర్ణానికి నేతృత్వం వహిస్తున్న దృష్ట్యా తమకు బలపరిచేవారి సంఖ్య గురించి తానేమీ చెప్పజాలనన్నారు.

మైనారిటీలో వున్న వర్గాల సాధక బాధకాల పరిష్కారానికి ప్రత్యేక శాఖలను ఏర్పాటు చేయాలని కార్యవర్గం తీసుకున్న నిర్ణయం గురించి ప్రశ్నించగా, దానిని అమలుజరపడానికి కొంత వ్యవధి వలసుందని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు.

శ్రీ ఫఖ్రుర్ రహమాన్ ఎన్నిక

కలకత్తా, జనవరి 20

పశ్చిమబెంగాల్ శాసనసభా సంకీర్ణ కాంగ్రెస్ పక్షం నాయకులుగా శ్రీ ఫఖ్రుర్ రహమాన్‌ను నేడు ఎన్నుకోవడంతో కాంగ్రెస్ శాసనసభాపార్టీలో చీలిక స్థిరపడిపోయింది.

అంతకు ముందు కాంగ్రెసు శాసనసభా పక్షం నాయకులుగా శ్రీ సిద్ధార్థ శంకర్ రేను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి 32 మంది శాసన సభ్యులు హాజరయ్యారు.

ఇది ఇలా వుండగా ఏ పద్ధతికి చెందని 5 గురు శాసనసభ్యులు శ్రీ నేపాల్‌రాయ్ నాయకత్వాన రాష్ట్ర శాసనసభలో యిచ్చిన పక్షానికి సహకరించాలని నిర్ణయించుకున్నారు.

బాద్షాఖాన్‌కు పద్మ బహూకరణ

శ్రీ శ్యాంచరణ్ శుక్లాచే

రాయపూర్, జనవరి 20

బాద్షాఖాన్ ఆహ్వాన సంఘం తరపున మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యాంచరణ్ శుక్లా బాద్షాఖాన్‌కు 1.25 లక్షల రూపాయల పద్మను బహూకరించారు.

22 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం పేదలు మరింత పేదలయ్యారు. ధనికులు మరింత ధనికులు అయ్యారని చెప్పగానికి విచారంగావుందని బాద్షాఖాన్ ఆహ్వానసభలో మాట్లాడుతూ అన్నారు. పట్టణాలలో కొద్దిగా అభివృద్ధి జరిగింది కాని, ఎల్లప్పుడు ఇంకా అలానే వుంటుందని ఆయన అన్నారు.

మహాత్మా గాంధీ, ఆయన ఆదర్శాలను జాతి మరచిపోయిందని ఆయన చెప్పారు.

సీతారాములక్ష్మణుల రాతిబొమ్మలు బయల్పడిన వైనం

హైదరాబాద్ వద్ద

హైదరాబాద్, జనవరి 10

హైదరాబాద్ కాలనీకి దగ్గర త్రవ్వుతుండగా సీతా, రామ, లక్ష్మణుల బొమ్మలు బయల్పడ్డాయి. ఈ బొమ్మలను నిన్నటినుంచి జనం తండోపతండాలుగావచ్చి చూస్తున్నారు. ఈ బొమ్మలు రెండు శతాబ్దాల క్రిందటివని తేలుస్తున్నారు.

వాలిపాల్ కోట్టలో స్థానం నాటుటకై త్రవ్వుతుండగా ఈ బొమ్మలు బయల్పడినట్లు తెలుస్తున్నది.

భద్రాచలం రామాలయంలో ఉన్న సీతా రామలక్ష్మణుల బొమ్మలలాగానే ఈ బొమ్మలు కూడా వున్నాయి.

400 మంది కిసాన్ ఆందోళనకారుల అరెస్టు

జైపూర్‌లో

జైపూర్, జనవరి 21

గంగానగర్‌లో జరుగుతున్న కిసాన్ ఆందోళన సందర్భంగా నేడు పోలీసులు 400 మందిని అరెస్టు చేశారు.

కిసాన్ ఆందోళన నేటికి 10 వ రోజు చేరుతుంది.

చురూలో విద్యార్థుల సమ్మె ఇంకా కొనసాగుతోంది.

జైపూర్‌లో జరిగిన పోలీసు కాల్పులపై ఒక హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. కాల్పులకు బాధ్యులైన అధికారులపై వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా డిమాండుచేస్తూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

భారత-పశ్చిమ జర్మనీల మధ్య మరింత సహకారం

జర్మన్ ప్రతినిధి బృందం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 21

భారత ఉత్పత్తులు అధికంగా దిగుమతి చేసుకోవడంద్వారా భారత - జర్మన్ ఆర్థిక సహకారాన్ని మరింత విస్తరం చేయాలని బాన్‌లో పర్యటిస్తున్న పశ్చిమజర్మన్ పారిశ్రామిక వేత్తల, వ్యాపారస్థ ప్రతినిధిబృందం నిన్న ఇక్కడ ఆశాభావం వ్యక్తపరచింది.

భారత వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సమాఖ్య ప్రతినిధులతో సమావేశమైన జర్మనీ వాణిజ్య ప్రతినిధి బృందం నాయకుడు డాక్టర్ హెర్మన్ 90 నిముషాలపాటు చర్చలు జరిపారు.

చర్చలు విజయవంతంగా జరిగాయని సమాఖ్య ప్రతినిధి ఒకరు పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు.

భారతదేశ పారిశ్రామికాభివృద్ధిని, ఉత్పత్తుల నాణ్యతను మరి కొంత మెరుగుపరచవలసి వుందని డాక్టర్ హెర్మన్ ప్రతినిధుల బృందం తెలియజేసింది

భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రతినిధి బృందం అంగీకరించింది.

దరఖాస్తు తగ్గింది. ఎగుమతులు ఎక్కువ కావడానికి బాన్ జర్మన్ సహకారంతో పరిశ్రమల స్థాపనను మరింత విస్తృతం చేయాలని ప్రతినిధి బృందం భారత్‌కు సూచించింది.

వడ్డీ తెల్లింపుల విషయంలో వర్తమాన దేశం నుంచి భారత్, అభివృద్ధి చెందుతున్న దేశాలకు, అభివృద్ధి చెందిన దేశాలకు ఎలా మినహాయింపు ఇవ్వాలో ప్రతినిధి బృందం సూచించింది.

శ్రీ శర్మ మృతికి సంతాప ప్రకటన

విజయవాడ, జనవరి 20

జనవరి 18 వ తేదీ ఏలూరు-చీరుపోలు మధ్య కారు ప్రమాదంలో మృతి చెందిన నవయుగ విద్యుత్ జనరల్ మేనేజర్, శ్రీ విద్యుత్ వార్డనర్ శ్రీ విశ్వనాథశర్మకు విజయవాడ విద్యుత్ డిస్ట్రిబ్యూటర్ల సంస్థల కార్య నిర్వాహకులు సమావేశం సంతాపం ప్రకటించింది.

విజయవాడ విద్యుత్ డిస్ట్రిబ్యూటర్ల సంస్థల కార్యనిర్వాహకుల సమావేశం విజయవాడ సర్క్యూట్ శ్రీ దారా సత్యనారాయణ అధ్యక్షతన నవయుగ విద్యుత్ కార్యాలయంలో జరిగింది.

లక్ష్మీ విద్యుత్ మేనేజర్ శ్రీనీలారామయ్య శ్రీ విశ్వనాథశర్మ మృతి తీరని లోటని పేర్కొనింది. సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

సమావేశంలో సంతాప సూచకంగా ఒక్క నిముషం అందరూ మౌనం వహించారు.

శ్రీ శర్మగారి కుటుంబానికి సానుభూతిని ఆ తీర్మానంలో తెలియజేశారు.

గాంధీ దర్శన్ రైలు ఢిల్లీ చేరిక

జనవరి 23 న

న్యూఢిల్లీ, జనవరి 20

ప్రస్తుతంరాజస్థాన్‌లో సంచారం చేస్తున్న గాంధీదర్శన్ ఎగ్జిబిషన్ రైలు జనవరి 23 న ఢిల్లీ చేరుకుంటుంది.

గాంధి జీవితానికి సంబంధించిన వివిధ అంశాలను ప్రజలు సందర్శించే నిమిత్తం ఈ దర్శన్ రైలు ఇక్కడ 5 రోజులు నిలుస్తుంది

భారత చరిత్రపై బొమ్మల ప్రదర్శన

హైద్రాబాదులో

హైద్రాబాద్, జనవరి 20

రామాయణ కాలంనుంచి కాంగ్రెస్ అంతి ప్రదర్శనవరకు మనదేశ చరిత్రను తెలియజేసే బొమ్మల ప్రదర్శనను రేపు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ కందూభాయి దేశాయి ప్రారంభోత్సవం చేస్తారు.

కారు ప్రమాదంలో 14 మంది మృతి

కొట్టాయం జిల్లాలో

కొట్టాయం, జనవరి 21

ఇక్కడకు 36 కిలోమీటర్ల దూరంలో వున్న బసంగనంపన్న ప్రజా గుంపుకి ప్రమాణీకుల బస్సు ఒకటి బోల్తాపడంతో 14 మంది చనిపోయారు. మరొక 20 మంది గాయపడినట్లు యిక్కడకు అందిన వార్తహనం తెలియజేస్తున్నది.

బసంగనం చర్చి ఉత్సవాలసందర్భంగా ప్రజలు దర్శించుకుని వెనుకకు వస్తున్న బస్సు ప్రజా గుంపులోకి దూసుకుని పోయింది. అనేకమంది ప్రజలు బస్సు కింద పడి నలిగిపోయారు. ప్రజల మీదుగా బస్సు పోయిన బస్సు బస్ గోడకు గుద్దుకుని ఆగిపోయింది. ఈ సంఘటనలో కొంతమంది ప్రయాణీకులు కూడా గాయపడ్డారు.

నలుగురు స్త్రీలు ఏడుగురు పురుషులు పాలై అస్పత్రిలో వ్యతిరేకించారు. తీవ్రంగా గాయపడిన యువకుని కొట్టాయం అస్పత్రిలో చేర్చారు.

ప్రమాద స్థలానికి మంత్రి పయనం

తిరువనంతపురం, జనవరి 21

రవాణాశాఖ మంత్రి శ్రీ కె. యం. జార్జి ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ప్రమాద స్థలానికి బయలుదేరి వెళ్ళారు.

హోం మంత్రి విచారం

కొట్టాయం జిల్లాలో జరిగిన కారు ప్రమాదం సంభవించి 14 మంది మరణించటం విచారకరమని కేరళ హోం మంత్రి శ్రీ మహమ్మద్ కోయా ప్రకటించారు.

శ్రీ దాసో (కేరళ కాంగ్రెస్) వాయిదా తీర్మానంపై మాట్లాడుతూ, ప్రమాదంలో ఎంత మంది మరణించి వీ ప్రభుత్వానికి అచ్చితంగా తెలియనని శ్రీ కోయా అన్నారు.

అందిన వార్తల ప్రకారం 16 మంది చనిపోయినట్లు తెలుస్తున్నదని శ్రీ కోయా పేర్కొన్నారు.

ప్రభుత్వం తగు సహాయం చేయగలదని ఆయన సభలో హామీ ఇచ్చారు.

రవాణాశాఖ మంత్రి సచివాలయ తదుపరి సవివరమైన ప్రకటన చేయవలసిందిగా స్పీకర్ శ్రీ దామోదరన్‌పిల్లై ఆదేశించారు.

మెడ్యాల్డు కులాల బిల్లుకు అస్సాం శాసనసభ ఆమోదం

షిల్లాంగ్, జనవరి 20

షెడ్యూల్డు కులాలు, తెగలకు సీట్ల రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలపాటు పొడిగించే రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించిన రూపంలో అస్సాం శాసనసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా సభకు హాజరుకాకపోయిన దృష్ట్యా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

జనరల్ నెవిన్ గయ ఆగమనం

గయ, జనవరి 20

బర్మా విప్లవ సమితి అధ్యక్షులు జనరల్ నెవిన్ నేడు బిహార్ పైమాలిక దిశానికి చెందిన విమానంలో గయ చేరుకున్నారు.

వర్షం కురుస్తున్నప్పటికీ, లెక్క చేయక గొడుగులు ధరించి ఉత్సాహంతోనూ బాధ్యతతోనూ జనరల్ నెవిన్‌కు స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చారు.

విమానం నుంచి జనరల్ నెవిన్ బయటకు అడుగుపెట్టగానే వారంతా ఒక్కసారిగా "బిహార్ బర్మా భాయ్ భాయ్" అని నినాదాలిచ్చారు.

వాట్నా కమిషనర్ జె. యస్. బారి, ఇంకా ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.

ఉషా కార్మికుల 10 వ రోజు సమ్మె

హైదరాబాదు, జనవరి 21

హైదరాబాదు ఉషా కార్మికుల సమ్మె 10 వ రోజులో ప్రవేశిస్తున్న డి. 23 వ తేదీ నుంచి త్రిపాదా రిసీవర్స్ కార్మికులు కూడా సమ్మె ప్రారంభిస్తారు.

వేతనసంబంధ సిఫారసులను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు పరచడానికి అంగీకరించాయి. కాని హైదరాబాదు ఇంజనీరింగు మేనేజ్‌మెంటు వారు. త్రిపాదా రిసీవర్స్ మేనేజ్‌మెంటు వారు మాత్రం అమలు చేసేందుకు తిరస్కరిస్తున్నారు.

కార్మికుల ప్రయోజనాలకు ప్రసంగిస్తూ రాజ బహదూర్ గౌడ్, ఈ మేనేజ్‌మెంట్లు కూడా సిఫార్సులను అమలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఈ ఫాక్టరీలో పని చేసే కార్మికులకు ముఖ్యంగా, ఇతర కార్మికులను కూడా సమీకరించాలని రాజబహదూర్ గౌడ్ కోరారు.

కార్మికులంతా శాంతియుతంగా సమ్మె జరిపి, అవసరమైతే సుదీర్ఘ సమ్మె కూడా సిద్ధంగా వుండాలని కె. ఎస్. మహేంద్ర కోరారు.

పార్లమెంటరీ బోర్డు సభ్యుల పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యుల పేర్లను అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించారు. దీనితోపాటు కొత్తగా క్రమశిక్షణా చర్యల కమిటీని కూడా ఆయన ప్రకటించారు.

పార్లమెంటరీ బోర్డులో శ్రీ జగ్‌జీవన్ రాంతోపాటు, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్, పార్లమెంటరీవ్యవహారాల మంత్రి శ్రీ పక్రుద్దీన్ అలీఅహ్మద్, డి. పి. మిశ్రా, సి. సుబ్రహ్మణ్యం, దర్బారాసింగ్, సిద్ధార్థ శంకర్ రే. వున్నారు.

క్రమశిక్షణాచర్యల కమిటీలో సభ్యులు డి. సంజీవయ్య, పక్రుద్దీన్ అలీఅహ్మద్, డి. ఎస్. తివారీ, మోహన్‌లాల్ సుఖాడియా వి. వి. నాయక్.

గతవారంలో జరిగిన కార్యవర్గ సమావేశం, సభ్యుల పేర్లు ప్రకటించాడానికి శ్రీ జగ్‌జీవన్‌రాంకు అధికార మిచ్చింది.

మహేంద్రమోహన్ చౌధరి ఢిల్లీ పయనం

షిల్లాంగ్, జనవరి 20

అస్సాంరాష్ట్రరెవిన్యూ మంత్రిమహేంద్ర మోహన్ చౌధరి. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో సమావేశమవటం నిమిత్తం అస్సాం రాష్ట్ర నేడు ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి బి. పి. చాలిహా అనారోగ్య కారణంగా, సచివాలయం తప్పకోవటానికి అనుమతి కోరడంతో ఈ సమావేశం నేడు అవసరమయ్యాయి.

తాల్‌చేర్‌లో ఎరువుల ఫ్యాక్టరీ

పశ్చిమ జర్మనీ సహకారంతో

భువనేశ్వర్, జనవరి 21

తాల్‌చేర్‌లోని ఎరువుల ఫ్యాక్టరీకి శ్రీకారం కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి డా॥ త్రిగుణసేన్ శంకుస్థాపన చేస్తారని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీకి 72 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనావేయబడింది.

పశ్చిమ జర్మనీ సహకారంతో భారత పెట్రోకెమికల్ కార్పొరేషన్ ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తుంది.

ఢిల్లీలో విదేశీవనితల సౌందర్య పోటీ

వచ్చే ఆదివారం

న్యూఢిల్లీ, జనవరి 21

ఇక్కడ ఆదివారం రాత్రి జరగబోయే అసాధారణ "సౌందర్య పోటీ" కార్యక్రమానికి రాష్ట్రపతి సతీమణి శ్రీమతి సరస్వతీగిరి ప్రధాన అతిథిగా వ్యవహరిస్తారు.

ఒక విదేశీ విమానయాన సంస్థ ఈ పోటీని నిర్వహించబోతున్నది.

భారత్‌లోవున్న విదేశీ సుందరీమణులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులని ఈ విమానయాన సంస్థ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రాజకీయ పార్టీలకు యాహ్యాఖాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 20

హింసాయుత చర్యలవల్ల భయంలేకుండా రాజకీయ కార్యకలాపాలను కొనసాగించవలసిన నీలిగా, శాంతియుత వాతావరణాన్ని పరిక్షీణింపజేయడానికి రా

బీహార్ పరిణామాలు

ప్రజాతంత్ర పార్టీల ఐక్యతకై విజ్ఞప్తి

శ్రీ భూపేష్ గుప్తా చే

పాట్నా, జనవరి 20

రాష్ట్రపతి పాలనను తొలగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వెంటనే ప్రయత్నించ వలసిందిగా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు బీహార్‌లోని ప్రజాతంత్ర పార్టీలకు, శక్తులకు విజ్ఞప్తి చేశారు.

బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు, సిండికేటు కాంగ్రెసు, జనసంఘ్, స్వతంత్ర, జనతా పార్టీలు మినహాయించి మిగతా పార్టీలన్నీ ఒక చోట కూర్చుని సంప్రతింపులు జరపాలని వత్తిడి కావిలేకుండానే మాట్లాడుతూ శ్రీ గుప్తా అన్నారు. కాలపరిమితి కార్యక్రమం, నాయకత్వం తదితరమైన సమస్యలను ఉమ్మడి ప్రయత్నాల ద్వారానే పరిష్కరించుకోవాలని అన్నారు.

సిండికేట్ కాంగ్రెసు, జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంపై జాగ్రత్తగా వుండవలసిందిగా ప్రజలకు శ్రీ గుప్తా హెచ్చరిక చేశారు.

[illegible] స్వాధీనం చేసుకొనాలనే [illegible]గానే బీహార్‌లో అధికా[illegible]నేందుకు యీ పార్టీలు [illegible] అయన అన్నారు.

[illegible], జనసంఘ్‌లతో [illegible] చేరాలని బీహార్ [illegible] నిర్ణయంపై [illegible]కకు యస్. [illegible] దేశంలోని [illegible]హానికరమని [illegible]స్. ఏ. చేస [illegible]ద్యమమైనదని [illegible] సర్దతిని [illegible]లనే ఆగా

[illegible]వాదనే [illegible]లు

[illegible] సంఘం

[illegible], జనవరి 21

[illegible]దవ వనుసరించి [illegible]నాణ చేయ మన్న [illegible]ల్ల స్వంత ఇండ్లలో [illegible]కికి అన్యాయం జరుగు [illegible]ద్ది ఎదవ' మీదనే (ఇది [illegible] వస్తులు వసూలు చేసే [illegible] దాచినట్లు తిరుపతి [illegible] ఒక తీర్మానంలో

[illegible] యీ నెల 16 న శ్రీ ఏ. [illegible]ధ్యక్షతన జరిగింది. [illegible]ముఖ్యమంత్రి, పురపాలక [illegible]ధ్రువెప్పేందుకై చైర్మన్ [illegible]డు ఎస్. రామానుజులు, [illegible]మిరెడ్డితో ఒక రాయబార [illegible] కౌన్సిల్ నియమించింది.

[illegible]లో నీటి కొరత సందర్భంగా [illegible]పులో బావులు త్రవ్వించాలేనని. [illegible] బావులకు కప్పడాలు కట్టించ [illegible]ల్లలు, పశువులు అందులో పడ [illegible]కినిస రక్షణ కల్పించకుండా అలాగే వుంచారని శ్రీ యు తు [illegible] రామయ్య, వెంకట సుబ్బయ్య [illegible]ంగ్ అధికారులను విమర్శించారు. [illegible]జనీరింగ్ శాఖ వని తీరు ఏమీ తృప్తి [illegible]లేదని పలువురు కౌన్సిలర్లు తీవ్రంగా [illegible]ంచారు. (వి. వి)

విద్యుత్తు కార్మికులకు మూలవేతనంలో 15 శాతం హెచ్చింపు

హైదరాబాద్, జనవరి 20

విద్యుత్తు కార్మికుల మూలవేతనంలో 15 శాతం శాశ్వతిక హెచ్చింపు గత ఏప్రిల్ నెలనుండి అమలులోకి వచ్చునట్లు యివ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్తుబోర్డు నిర్ణయించింది.

నెలకు రు. 400 వరకు వేతనం పొందుతున్న ఉద్యోగులందరికీ 1969-70 వేతన బిల్లులపై నాలుగు శాతం ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని యిది వచ్చే ఏప్రిల్ నెలలో చెల్లించాలని బోర్డు నిర్ణయించింది.

కార్మికులకు ఈ సహాయాన్ని అందజేస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తుబోర్డు ఎంప్లాయీస్ యూనియన్ (జనతా కార్యదర్శి శ్రీ ఏ. వెంకటేశన్ విద్యుత్తుబోర్డుకు కృతజ్ఞతలు తెలిపారు.

భూసంస్కరణల చట్టంపై రిట్‌పిటిషన్

కేరళలో

కొచ్చిన్, జనవరి 20

కేరళ భూసంస్కరణల సవరణల చట్టం లోని వివిధ నిబంధనలను సవాలుచేస్తూ వేసిన ఒక రిట్ పిటిషన్‌ను కేరళ హైకోర్టు నేడు రాజలు చేసుకున్నది.

రిట్‌పిటిషన్‌ను దాఖలు చేసుకుంటూ, న్యాయమూర్తి ఎమ్. యు ఐకాన్, ప్రతివాదులైన, రాష్ట్ర ప్రభుత్వం లాండ్‌బోర్డు పూర్వపాక నివాసులు, ముగ్గురు కౌలుదార్లకు నోటీసు ప్రతులను పంపింది.

పిటిషనర్ ఎమ్ వి. నారాయణనాయర్‌కు రెండు గ్రామాల్లో 23 ఎకరాల భూమివుంది. నష్టపరిహారం చెల్లించకుండా భూమిని తీసుకొనే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆయన వాదిస్తున్నారు.

కోర్టు ఫిబ్రవరి 29 న వివరణ జరుపుతుంది.

పెదగూడెంలో విప్లవవాదుల అరెస్టు

రాజమండ్రి, జనవరి 21

తూర్పు గోదావరి జిల్లా, రంపచోడవరం తాలూకా కొండమొదలు ప్రాంతం పెదగూడెం గ్రామంలో ఈ నెల 11 న శ్రీ సింహాద్రి సుబ్బారెడ్డి, శ్రీ సింహాద్రి వెంకటరెడ్డి, శ్రీ అంజిరెడ్డి అనే విప్లవవాదులను కొండమొదలు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలియవచ్చింది.

వీరు గుంటూరు జిల్లాకు చెందిన వారని తెలుస్తున్నది. (వి. వి)

అనంతపురం జిల్లాలో రు. 44 వేల లూటీ

అనంతపురం, జనవరి 20

కదిరి తాలూకా నెల్లదెరువు గ్రామంలో శ్రీ రామకృష్ణయ్య చెట్టి అనేవ్యక్తి ఇంటిపై దాదాపు 25 మంది వ్యక్తులు దాడి జరిపి రు. 44 500 విలువ చేసే నగలను, యితర వస్తువులను దోచుకుని పోయారు.

దాడి జరిపిన వారు, నాటు తుపాకులు, బాణాలను వినియోగించారు. ఇంటి యజమాని మేడపైన వున్న తన గదిలో జాగరం చేసుకుని, వరండాపైన విద్యుని కాల్పులు జరిపారు. అయితే యీ కాల్పులలో ఎవరూ గాయపడ లేదు.

ఈ సందర్భంలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. పోలీసు సూపరింటెండెంట్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడికి నక్సలైట్లు కారణమనే గట్టి వూహాలు ఒకటి వున్నది.

నైజీరియా అంతర్యుద్ధ సమాప్తి

సోవియట్ సంతృప్తి

మాస్కో, జనవరి 20

సామ్రాజ్యవాదులు సహాయం చేసిన వేర్పాటువాదుల అంతర్యుద్ధం నైజీరియాలో ముగిసినప్పటికీ, ఆ దేశ సంఘటనపై సోవియట్ వార్తాపత్రికలు ఎక్కువ శ్రద్ధను చూపుతున్నాయి. తమ సహకారం ఓడిపోయిన తరువాత ఎత్తుగడను తిరిగి రూపొందించుకునేందుకు సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు.

బయాఫ్రా పాలకులకు అనుకూలంగాను, నైజీరియాకు వ్యతిరేకంగాను వుండే బ్రిటిష్ ప్రచారం అకస్మాత్తుగా నైజీరియాకు స్నేహపాత్రమైనదిగామారింది. విచ్ఛిన్నకరశక్తులను ప్రోత్సాహించేయటంద్వారా యిబ్బందులను సృష్టించినప్పటికీ దేశాలయిన్నప్పుడు నైజీరియా యిబ్బందుల పట్ల సానుభూతిని వెలిబుచ్చుతున్నాయి. సహాయం పేరిట నైజీరియా ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను కుంటుపరచాలని పట్టుపడేశాలు భావిస్తున్నాయి.

నైజీరియాలో గిరిజన పరిస్థితుల, వారిమధ్య వివాదాలు యింకా గట్టిగా ఉన్నాయని సోవియట్ పత్రికలు తెలియచేస్తున్నాయి. వివిధ తెగల మధ్య ఏర్పాటైన, శత్రుత్వాన్ని తిరిగి రెచ్చగొట్టి వచ్చునని పట్టుపడే శక్తులు భావిస్తున్నాయి.

పరస్పర సౌకర్యాలు, యితర సౌకర్యాలు పేరిట తమ ఉద్దేశాలను దాచి పెట్టుకొని పూర్వపు ఆర్థిక, రాజకీయ పరిధి నే నైజీరియాను వుంచాలని సామ్రాజ్యవాదదేశాలు ప్రత్యేకంగా బ్రిటన్ భావిస్తున్నాయి. మానవతా దృష్టి, శాంతిమాటా పాత్రల ముసుగులో గిరిజన సంక్షోభం పేరిట తమలక్ష్య సాధనకు ఎక్కువ ప్రాముఖ్యతను యిస్తున్నారు. జాతీయ సమగ్రత, గట్టి కేంద్ర అధికారం ఏర్పడకుండా వుండేందుకు ప్రయత్నిస్తున్నారు. గట్టి కేంద్ర అధికారం ఏర్పడితే విడిగా పెట్టుబడులకు, వ్యతిరేకంగా గట్టి పోరాటం ప్రారంభమవుతుందనే భయమే సామ్రాజ్యవాదులకు తగ్గలకు కారణం.

నైజీరియాలో మూడు సంవత్సరాలపాటు యుద్ధజ్వాలలు ఆరిపోకుండా సామ్రాజ్యవాదులు మరింతగా దోహదం చేశారు. ఈ మంటలను ఆర్పివేసిన తరువాత, మంటలను తిరిగి లేపేందుకు అత్యుత్సుకరమైన మార్పులతో సామాజిక పరివర్తనం జరగకుండా నిరోధించేందుకు సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు.

విదేశీ గుత్తపెట్టుబడిదారులు నైజీరియాను యింకా దోచుకొని, పెద్ద లాభాలు సంపాదించేందుకుగాను సామ్రాజ్యవాదులు యీ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆఫ్రికాలో జరుగుతున్న పరిణామాలపై అమెరికాకూడ ఆందోళన వెలిబుచ్చుతున్నది. విదేశాంగమంత్రి విలియమ్‌రోజర్స్ నైజీరియాతోపాటు 8 ఆఫ్రికన్ దేశాల పర్యటన ఫిబ్రవరి నుండి ప్రారంభమవుతుంది.

ఇటువంటి సర్దుబాటు విప్లవాత్మక మార్పులను ఆపజాలకపోవచ్చని యిక్కడ పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇటీవల కాలంలో అధ్యక్షులు నిక్సన్, ఉపాధ్యక్షులు అగ్న్యూలు ఆసియాలో పర్యటన జరిపినప్పుడు ప్రజల పూలమాలలతో కాక రాళ్ళు, నల్లజండాలతో స్వాగతం చెప్పారు. ఆఫ్రికాలో రోజర్స్‌కుకూడ అటువంటి గతే పట్టుకుంది.

రాయపూరు, జనవరి 20

గంగారామ్ తివారీపై చేసిన నిందారోపణలకు కేవలం రాజకీయ గూండాయిజమే కారణమని నేడు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

వరదలో కొట్టుకు పోయిన వంతెన

బాలాఘాట్‌లో

భోపాల్, జనవరి 21

బాలాఘాట్ జిల్లాలోని వాన్‌గంగ, వుమ్నూర్ రోడ్. సచినాయి నదిపై వున్న వంతెన వరదలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది.

గత 48 గంటలలో 9 సెంటిమీటర్ల వర్షం పడటంతో నదికి నీటిమట్టం పెరిగి వంతెన కొట్టుకుపోయినట్లు ఇక్కడకు వార్తలందాయి.

అమరవీరుల దినం పాటింపు

తెలంగాణా ప్రజాసమితుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 21

ఈ మధ్య ఏర్పాటయిన రెండు తెలంగాణా సమితులు కలిసి ఒక సంయుక్త ప్రకటనలో శనివారంనాడు 'అమర వీరుల దినం'గా పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి చెన్నారెడ్డి అధ్యక్షతన నమితి ఆ రోజున బందును పిలుపిచ్చింది.

ప్రజాసమితి అధ్యక్ష పదవినుంచి చెన్నారెడ్డిని తొలగించి పోటీ సమితిని స్థాపించిన మాజీమంత్రి శ్రీమతి సదాలక్ష్మి ఇలా ప్రకటించారు:

నేను, పోటీ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మేయర్ లక్ష్మీనారాయణ, కొండా లక్ష్మణ్ ప్రత్యేక తెలంగాణాకోసం వాదించే ఇంకా తదితర నాయకులూ కలసి హైదరాబాద్, సికింద్రాబాద్ బహిరంగ సభలలో అమర వీరుల దినంనాడు ప్రసంగిస్తాము.

ప్రత్యేక తెలంగాణా ధ్యేయం కోసం అనుపూర్వంచిన వారికి శ్రద్ధాంజలి ఘటించడమే మా ఉద్దేశం కాబట్టి 'అమర వీరుల దినాన బంద్ చేయబోము. అయితే బస్సులపైనా, దుకాణాలపైనా ఇంకా ముఖ్యమైన కేంద్రాలలోనూ నల్లజండాలు మాత్రం ఎగురవేస్తాము.

అమరవీరుల దినాన ప్రత్యేక తెలంగాణా ధ్యేయానికి పునరంకితం చేయవలసినదని కూడా శ్రీమతి సదాలక్ష్మి ప్రకటించారు.

పడవలలో బియ్యం రవాణా

నిఘాశాఖ పట్టివేత

హైదరాబాద్, జనవరి 21

గుంటూరు జిల్లా పెనుమూడివద్ద కృష్ణా నదిలో 200 బస్తాల దొంగ బియ్యం చేరవేస్తున్న 4 పడవలను గత ఆదివారం రాత్రి నిఘా శాఖవారు పట్టుకున్నారు.

ఈ నిఘాశాఖ అధికారులు స్టీమ్‌లాంచ్‌లో వెళ్ళి దొంగ బియ్యం రవాణా చేస్తున్న బోట్లను పట్టుకున్నారు.

ఈ సందర్భంగా 8 మందిని అరెస్టు చేయడం కూడా జరిగిందని నిఘాశాఖ పోలీసు సూపరింటెండెంటు జి. గుణనాథరావు ప్రకటించారు.

ఉదయపూర్ జిల్లాలో 'ఫ్లూ' వల్ల 731 మంది మృతి

జైపూర్, జనవరి 20

ఉదయపూర్ జిల్లాలో 'ఫ్లూ' వలన గత ఒకటిన్నర మాసాలలో 731 మంది మరణించారని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ రోషన్ లాల్ తెలియచేశారు.

తాహేగారద తహశీల్‌లోనే 257 మంది మరణించారని ఎన్‌కా విలేకరులకు శ్రీ రోషన్ లాల్ చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 'ఫ్లూ' అదుపులో వున్నదని అన్నారు.

ప్రధాన మంత్రితో సంస్థానాధీశుల సంభాషణలు

న్యూఢిల్లీ, జనవరి 20

మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులు భారంధర, పాటియాల మహారాజులు నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని విడి విడిగా కలుసుకున్నారు.

రాజ భరణాల రద్దును రూపొందించిన బిల్లు వారి సంభాషణలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటు బడ్జెటు సమావేశం సందర్భంగా రాజ భరణాల రద్దును రాజ్యాంగాన్ని సవరించాలని మంత్రివర్గం యింతకుముందే నిర్ణయించింది.

నష్ట పరిహారం మొత్తం, తెల్లింపు విధానంపై మాజీ సంస్థానాధీశులతో చర్చలకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ, సంస్థానాధీశులు ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించటం లేదు.

గాయత్రీదేవి బెదిరింపు

జైపూర్, జనవరి 20

మాజీ సంస్థానాధీశులయిన్న రాజ భరణాలను రద్దుచేస్తే 5 లక్షల మంది నిరుద్యోగులవుతారని రాజస్థాన్ స్వతంత్రపార్టీ అధ్యక్షురాలు మహారాణి గాయత్రీదేవి నేడు బెదిరించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ శివరామ్ రణే మృతి

రైల్వే ఆస్పత్రిలో

బాంగలోర్, జనవరి 20

మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులు శ్రీ శివరామ్ రంగోరణే నేడు బుష్నల్ రైల్వే ఆసుపత్రిలో మరణించారు.

ఆయనవయస్సు 69 సంవత్సరాలు.

ఈయన 1946 నుంచి 1952 వరకు బొంబాయి అసెంబ్లీ సభ్యుడుగా పని చేశారు.

మహారాష్ట్రలో రెండురోజుల క్రిందట ఏర్పాటు చేసిన సిండికేట్ కాంగ్రెస్ అధ్యక్ష కమిటీలో కూడా శ్రీ రణేకు సర్వత్వం లభించింది.

నిక్సన్‌కు పరాజయం తప్పదు

ఉత్తర వియత్నాం ప్రకటన

టోకియో, జనవరి 21

వియత్నాం యుద్ధాన్ని కొనసాగించడమే అమెరికా ప్రభుత్వ విధానమని, నిక్సన్ పరిపాలనలోని మొదటి సంవత్సరాన్ని పర్యవేక్షిస్తూ ఉత్తర వియత్నాం నేడు ప్రకటించింది.

దూకుడు పద్ధతుల్ని నిక్సన్ ఎంతగా కొనసాగిస్తాడో, అంతకంటే ఎక్కువ అపజయాన్ని ఆయన ఎదుర్కొంటాడు" అని కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'నహన్‌దన్' ఒక వ్యాసం రాసింది.

వియత్నామీకరణ యుద్ధం అని పిలవబడే ఈ యుద్ధాన్ని ఆ వ్యాసం విశదంగా విమర్శించింది.

అతి త్వరలోనే సిండికేట్ పతనం

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

గుంటూరు, జనవరి 20

సిండికేట్ కాంగ్రెసు రెండు నెలలకు మించి మనుగడ సాగించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

గుంటూరులో నిన్నజరిగిన పౌర సన్మానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ సిండికేటు కాంగ్రెసుకు తన స్వంత కార్యక్రమం అంటూ ఏమీలేదని, వివిధ రంగాలలో ప్రజలను గందరగోళ పరచడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.

ప్రధాని నియంతగా వ్యవహరిస్తున్నదంటూ ఆరోపిస్తున్న సిండికేటు కాంగ్రెసు స్వయంగా నియంతృత్వ ధోరణులను అవలంబిస్తోందని, దేశంలో యిక అరాజకం చలామణి చేయాలని చూస్తోందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక పక్షం చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తే అది చరిత్రలో అత్యంత విషాదకరం కూడా అవుతుందని కూడా పేర్కొన్నారు.

ప్రజల చరిత్ర వాంఛలను ప్రధాని ప్రతిబింబిస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

యువతరం పరిస్థితి కొనసాగాలన్న సిండికేటు నాయకులు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంలో విఫలమయ్యారని, ఇటువంటివారికి దేశంలో భవిష్యత్ వుండదని, ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిష్ఠను మంటగలపాలని ప్రయత్నించడమే తప్ప వీరికి ఒక సిద్ధాంతం అంటూ లేదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, చేనేత మంత్రి శ్రీ ఎ. రంగనాయకులుతో సహా అయిదుగురు రాష్ట్రమంత్రులు గుడుమూర్తిని నిన్న పౌరసన్మానం జరిగింది.





చిలకలూరిపేటకు మొదటిసారిగా రాక

నేడే రాత్రి 7 గం॥లకు బ్రహ్మాండమైన ప్రారంభం!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ఆసియాలో కెల్లా ప్రఖ్యాతి వహించిన సర్కస్

చిలకలూరిపేట - బస్ స్టాండు ఎదురుగా

23-1-70నుండి రోజూ 2 ప్రదర్శనములు. సా॥ 6-30 — రా॥ 9-45

(శని, ఆదివారములు మ॥ 3 గంటలకు మ్యాటినీ)

జనవరి 26 (రిపబ్లిక్ డే)న మ॥ గం. 3 లకు ప్రత్యేక ప్రదర్శనము

1970సంలో రూపొందించబడిన సరికొత్త ఫీట్సు కొన్ని ప్రత్యేక ఆకర్షణలు

★ఎరీనాలో ఒకేసారి 22 సింహములు పులులతో ప్రొఫెసర్ కేశవరావుచే అనేకవిన్యాసములు

★తిరిగే గ్లోబ్‌పైన ఫ్లడ్ లైట్ల కాంతిలో ప్లాస్టిక్ గులాబీ చేయు విన్యాసము

★ ఇండియన్ సర్కస్ చరిత్రలో మొదటిసారిగా ఒక దారిపైనే 40 అడుగుల దూరము జీప్ జంప్

★ క్రింద ఏ విధమైన రక్షణ వలయము లేకుండా మృత్యు ముఖములో 40 అడుగుల ఎత్తుపై మూడడుగులాం మహాత్మ ఒడలు గగుర్పాటుగావించే ఉయ్యాల ఫీట్లు

★ ఇండియాలో కాని మరే దేశంలో కూడ ప్రదర్శింపబడని ఫీట్ - ఏనుగు సైకిల్ స్వారీ చేయుట

అంతర్జాతీయ ఖ్యాతివహించిన 300 మంది ఆర్టిస్టులు, 65 సింహములు, పులులు, 7 ఏనుగులు, 15 గుర్రాలు, 8 ఒంటెలు, ఎలుగుబంట్లు, ఆఫ్రికన్ జీబ్రాలు మరియు ఇతర జంతువులచే మరెన్నో యితర ఫీట్లు.

రేట్లు : పెద్దలకు : స్పెషల్ రు. 3-50, 1 వ క్లాసు రు.2-50, 2 వ క్లాసు రు. 1-50, గ్యాలరీ రు. 1-00

3 నుండి పైన 10 సం॥రాలు పిల్లలకు : స్పెషల్ రు. 2.50, 1వ క్లాసు రు. 1.50, 2 వ క్లాసు రు. 1.00, గ్యాలరీ రు. 0.50

చిలకలూరిపేటలో మా ప్రదర్శనములు 10 రోజులు మాత్రమే : ఆఖరి ప్రదర్శనము 0—2—70

SUVARNA

VIJAYA STUDIO Roophala

విజయవంతముగా ప్రదర్శింపబడుతున్న



ఆంధ్ర: విజయ పిక్చర్స్ లిమిటెడ్; నెల్లూరు: కళ్యాణ్ ఫిల్మర్స్, కైకలూరు: దివ్యదర్శా కంబైన్స్

విప్లవ కమ్యూనిస్టు పార్టీకి రాజీనామాలు

బొల్లవరంలో

కర్నూలు, జనవరి 22

కర్నూలు తాలూకా, బొల్లవరం గ్రామానికి చెందిన శ్రీయుతులు యస్. కృష్ణుడు, ఎన్. రామణారెడ్డి, వి. నర్సయ్యలు విప్లవ కమ్యూనిస్టుపార్టీ అన్ని బాధ్యతలకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలిస్తూ వేరు వేరుగా ప్రకటనలు చేశారు.

విప్లవ కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న కార్యక్రమం, విద్రోహులు, విచ్ఛిన్నకారులు చెలరేగి అల్లకల్లోలాలు సృష్టించి శాంతియుత జీవితాలను భంగపరచేలా వుంది కనుక తాము రాజీనామాలు చేస్తున్నట్లు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మిక సంఘాల గుర్తింపు చట్టబద్ధానికై బిల్లు

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 20

రాష్ట్రంలో కార్మిక సంఘాల గుర్తింపు విధానాన్ని చట్టబద్ధం చేసే ఒకబిల్లును బడ్జెట్ సమావేశంలో తేవటానికి ప్రభుత్వం నిశ్చయించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. సంజీవరెడ్డి ఎ. యస్. యస్. విలేకరితో చెప్పారు.

ప్రస్తుతం మేనేజిమెంటు, కార్మికసంఘాల మధ్య ప్రవర్తనా నియమావళి ననుసరించి స్వచ్ఛందమైన విధానం పాటించటం జరుగుతున్నదని అన్నారు.

ఇప్పటికున్న పారిశ్రామిక న్యాయస్థానాలను రద్దుచేసి వాటిస్థానే హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక పారిశ్రామిక సంబంధాల కమీషన్ ఏర్పాటు చేయటాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.

ఈ కమీషన్‌లో కార్మిక ప్రతినిధి ఒకరు, కార్మిక వ్యవహారాలు క్షుణ్ణంగా తెలిసినటువంటి యజమానుల ప్రతినిధి వుంటారని అన్నారు.

ఈ తర్వాత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షతన గల జాతీయలేబర్ కమిషన్ చేసిన సిఫారసులకు అనుగుణ్యంగానే వుంటుందని అన్నారు.

ఈ పారిశ్రామిక సంబంధాల కమీషన్ పారిశ్రామిక వివాదాలపై మధ్యవర్తిత్వం వహించటమే కాక వెరిఫికేషన్ పరిధాలను బట్టి కార్మిక సంఘాలను గుర్తించే బాధ్యతను కూడా తీసుకుంటుందని అన్నారు.

ఇట్టి బాధ్యత తీసుకోవటంలోనే గాక జాతీయలేబర్ కమీషన్ సిఫారసులనుఅమలు చేయటానికి చర్యలు తీసుకోవటంలో కూడా భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిదని అన్నారు.

బొంబాయి నిర్ణయాల ప్రాతిపదికపై రాష్ట్ర బడ్జెట్

కాశ్మీరు ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీనగర్, జనవరి 21

ఇటీవల బొంబాయి కాంగ్రెసు ప్లీనరీ సమావేశంలో జరిగిన నిర్ణయాలను దృష్టిలో వుంచుకుని రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించడం జరుగుతుందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశించి ప్రసంగిస్తూ అభివృద్ధి విరోధక వైఖరులను ఎదిరించి, సోషలిజం మార్గంవెంట నడవడానికి ప్రజలు కృతనిశ్చయంతో వున్నట్లు ఇటీవలి ఘటనలు తెలియచేస్తున్నాయని శ్రీసాదిక్ అన్నారు. రాష్ట్రంలోని కార్మికులను, కర్షకులను ముఖ్యమంత్రి అభినందిస్తూ రాష్ట్రానికి వీరు వెన్నెముకలాంటి వారనిఅన్నారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులోని పరిస్థితిని శ్రీ సాదిక్ ప్రస్తావిస్తూ, అక్కడి ప్రజలు తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా వున్నారని తెలియచేశారు.

రిపబ్లిక్ దినోత్సవ శుభనమయాన

ఆంధ్ర రాజకీయ పాఠక లోకానికి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి సమర్పించు కానుక!

విశాలాంధ్ర

రాజకీయ వార పత్రిక

1/2 డెమ్మీ సైజు 12 పేజీలు

విడి ప్రతి 25 పైసలు

సంవత్సర చందా	రు. 12/-
అర్ధ సంవత్సర చందా	రు. 6/-
3 నెలల చందా	రు. 3/-

★

వారం వారం .... అంతర్జాతీయ, జాతీయ సంఘటనలపై సమీక్ష, సిద్ధాంత రాజకీయ సమస్యలపై వ్యాసాలు, ప్రజా ఉద్యమ అనుభవాలపై వ్యాసాలు, సినిమారంగం, కథానికలు, సంక్షిప్త వార్తలు, వ్యాఖ్యలుతదితరశీర్షికలతోవెలువడుతుంది.

ఇతర వివరాలకు:

మేనేజరు : విశాలాంధ్ర

(రాజకీయ వారపత్రిక)

మాచవరం పోస్టు, విజయవాడ-4.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర అచ్చుప్రింటర్స్, విజయవాడ-4